SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS

303737



ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

ఉదయం ✻✻✻ విజయవాడ సోమవారం 13-12-1971 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 58 సంచిక 240 6 పుటలు రు 10 పైసలు పోస్టులో ఇవ్వటానికి 2 పైసలు మొత్తం 18 పైసలు

ఢాకా ప్రాంతంలో భారత్ గాలిగుమ్మటం దళాలు

శత్రు సేనల ప్రతిఘటనను ఎదుర్కొని నగరంవేపు మన సైనికుల పురోగమనం

పట్టణంలో ముక్తివాహిని పిజ్జాంఛణ: హిలీ ప్రాంతంలో సంకుల సమరం

న్యూఢిల్లీ, డిసెంబర్ 12:

బ్రిగేడ్ పరిమాణంలో వున్న భారత గాలిగుమ్మటం దళాలు నేడు ఢాకా ప్రాంతంలో మేఘ్నా-జమునానదుల మధ్య దిగాయని అధికార వర్గాలవారు ఇక్కడ వెల్లడించారు.

ఈ గాలిగుమ్మటం సైనికులకు మొదటో కొంత ప్రతిఘటన ఎదురయినదని, అయితే ఆ తరువాత వారు తమ లక్ష్యంవేపు సాగిపోతున్నారని ఈ వర్గాలవారు చెప్పారు.

ఇదిలా వుండగా ఉత్తర బంగ్లాదేశ్‌లో నిన్న స్వైమెన్‌సింగ్‌ను వశపరచుకొన్న భారత సైన్యాలు రెండురోజుల క్రితం లఘుగంజిపర్వత మేఘ్నానది పశ్చిమతీరాన హెలికాప్టర్లలో దిగిన భారత సేనలు ఢాకావేపు పురోగమిస్తున్నాయి.

ప్రస్తుతం ఢాకావద్దనున్న పాకిస్తానీ అశ్రమిత దళాలు తగించి పోరాడుతయో లేక, జనరల్ మానెక్ షా హితవును పాటించి, లొంగిపోతాయో తెలియలేదు.

లొంగిపోతే జెనీవా సంప్రదాయాల ప్రకారం గౌరవంగా చూడగలమని, లేదా పోరాటం జరిగితే బచ్చినంగా మరణానికి లోను కావలసి వస్తుందని పాక్ సైనికులకు జనరల్ మానెక్ షా హెచ్చరించి వున్నారు.

జనరల్ జాకబ్ ప్రకటన

బంగ్లాదేశ్‌లోని నిర్ణీత ప్రాంతాలలో గాలిగుమ్మటం సైనికులను దింపినట్లు భారత సైన్యం తూర్పువిభాగం ప్రధానాధికారి మేజర్ జనరల్ జె. ఎస్. అర్. జాకబ్ నేడు కలకత్తాలో వెల్లడించారు.

ఏయే ప్రాంతాలలో గాలిగుమ్మటం సైనికులను (పారాట్రూపర్స్) దింపింది ఆయన వెల్లడించలేదు కాని ఈ సైనికులు తమ విధులను సంతృప్తి కరంగా నెరవేర్చుకొని పోతున్నారని మాత్రం చెప్పారు.

శైరబజార్--ఢాకా మార్గంలోముందుకు సాగిపోతున్న భారత సైనిక దళాలు ఇప్పుడు బంగ్లాదేశ్ రాజధాని నగరానికి 43 కిలో మీటర్ల దూరంలో వున్నాయని ఆయన తెలిపారు.

ఒక ప్రశ్నకు జనరల్ జాకబ్ జవాబిస్తూ బంగ్లాదేశ్ ముక్తివాహిని దళాలు ఢాకా నగరంలోను, బయటాకూడా పాకిస్తానీ సైన్యంతో తలపడ్డాయన్నారు.

దక్షిణ బంగ్లాదేశ్‌లోని ఖుల్నాపట్టణానికి సమీపానున్న దుర్గంత్‌పూర్ కంటోన్మెంట్ విముక్తి జరిగినట్లు ఆయన వెల్లడించారు.

బంగ్లాదేశ్‌లో 9 రోజులనాడు ప్రారంభమయిన విమోచన చర్యలు పురోగతి గురించి జనరల్ జాకబ్ ఈ ఉదయం యిక్కడ పత్రికలవారికి తెలియ జేస్తూ బంగ్లాదేశ్‌లో చాలా, చాలా భూభాగం విముక్తి కావించబడినదని అన్నారు. ఆ ప్రాంతంలో ఎన్ని చదరపు మైళ్ళ మేరకు వుంటుందో తాను తక్కా కట్టలేదని కాని చాలా విస్తృత ప్రదేశమే విముక్తి అయిందని ఆయన ఒక ప్రశ్నకు సమాధానంగా వివరించారు.

వివిధ ప్రాంతాలలోని భౌగోళిక పరిస్థితి బట్టి చూస్తే భారత సైన్యం పురోగమనవేగంగా జరుగుతున్నట్లేనని జనరల్ జాకబ్ అన్నారు.

బంగ్లాదేశ్‌లో నదులు పాకిస్తానీ సైనికులకు మంచి రక్షణ కల్పించాయని. పాక్ సైనికులు ఉపసంహరించుకున్నప్పుడల్లా నదుల మీద వంతెనలను ధ్వంసం చేసి పోతున్నారని. వీటికి పునర్నిర్మాణంకావలసి వస్తున్నదని ఆయన అన్నారు. ఈ ఇబ్బంది వున్నాకూడా మన సేనల పురోగతి చాలా వేగంగా జరుగుతోందని ఆయన చెప్పారు.

హిల్లీ రంగంలో పెక్కు టాంకులను కలిగి వున్న పాక్ సైనికులతో భారీ పోరాటం కొనసాగుతోందని ఆయన అన్నారు. అయితే ఉత్తరాది రంగంతో పాక్ సేనల సంబంధాలను విచ్ఛిత్తి చేశామని. మన సేనలు ఇప్పుడు ఢోగ్రాపేవు సాగిపోతున్నాయని ఆయన గెలిపారు.

దినాజ్‌పూర్ ప్రాంతంలో శత్రు నిర్మూలన చర్యలు కొనసాగుతున్నాయని ఆయన అన్నారు.

ఫిరోజ్‌పూర్ సమీపంలోని షిజ్రాలో పాకిస్తానీలు వదిలి వెళ్లిన 10 ట్రక్కులకు సరిపోయే అయుధాలు, మందుగుండు, తీవులు

శ్రీమతి గాంధితో రష్యా ఉపప్రధాని చర్చలు

న్యూఢిల్లీ, డిసెంబరు 12 : సోవియట్ యూనియన్ బంగ్లాదేశ్‌ను గుర్తించేమన్న భారత—సోవియట్ చర్చలలో ప్రస్తావనకు వచ్చే అంశాలలో ఒకటని అధికార ప్రతినిధి నేడు సూచించారు.

సోవియట్ ఉపప్రధాని శ్రీ కుజ్నెట్సోవ్ నేటిమధ్యాహ్నం ప్రధాని శ్రీమతిఇందిరాగాంధిని కలుసుకుని, ఆమెతో చర్చలు జరిపారు.

ఈ చర్చలలో పాల్గొన్న ప్రధాని కార్యదర్శి శ్రీ కె. ఎన్. హక్సర్ తర్వాత శ్రీ కుజ్నెట్‌తో చర్చలు జరిపారు.

శ్రీ కుజ్నెట్ నేటి మధ్యాహ్నం రాష్ట్రపతిని కూడా కలుసుకున్నారు. ఢిల్లీలో శ్రీ కుజ్నెట్ జరిపే చర్చలు, మాస్కోలో భారత ప్రతినిధి శ్రీ పి. సి. ధార్ జరిపే చర్చలు ఒకే అంశాలకు సంబంధించినవని ఒక ప్రశ్నకు సమాధానంగా అధికార ప్రతినిధి చెప్పారు.

ఢిల్లీ, మాస్కోలలో చర్చలు శాంతి,సుస్థిరతలను పెంపొందించడానికేనని, యుద్ధ విస్తరణకు కాదని ఆయన అన్నారు.

చిటగాంగ్ రేవులో పెక్కు పాక్ నౌకల ముంచివేత

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్నం, డిసెంబరు 12 : భారత్ నౌకాయుద్ధరంగం నౌకాదళానికి చెందిన విమానాల, గతరాత్రి చిటగాంగ్‌పై దాడులు కొనసాగించినట్లు నేటి ఉదయం ఇక్కడ తూర్పు రంగం నౌకా దళం ప్రధాన కార్యాలయం విడుదల చేసిన ప్రకటన తెలుపుతున్నది.

చిటగాంగ్ రేవు నుంచి పారిపోవడానికి ప్రయత్నిస్తున్న పెక్కు శత్రు నౌకలపై భారత యుద్ధనౌకలు దాడిచేసి, వాటిని ముంచి వేసినట్లు ఈ ప్రకటన తెలిపింది.

చిటగాంగ్ పోర్టుపై మన విమానాలు, యుద్ధ నౌకలు దాడులు కొనసాగిస్తున్నవి.

ఢాకాపై విమాన దాడుల నిలుపుదల

విదేశీయులను తరలించడానికి వెసులుబాటు

న్యూఢిల్లీ, డిసెంబరు 12 : ఇతర దేశాల వారు తమ దేశాలకు తరలించేందుకు వీలుగా ఢాకా నగరంపై విమాన దాడులను నేడుభారత ప్రభుత్వం నిలుపుదల చేసింది. ఈ నిలుపుదల ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు అనుమతించారు. తరువాత మరి రెండు గంటలు పొడిగించారు.

—:o:—

సిక్కావద్ద పాక్ విమానం కూల్చివేత

హైదరాబాద్, డిసెంబరు 12 : నేటి మధ్యాహ్నం రెండు గంటలకు సిక్కా విమానాశ్రయ సమీపంలో పాకిస్తాన్‌కు చెందిన ఒక ఎఫ్—104 విమానాన్ని భారత్‌సైన్యాలు కూల్చివేసినట్లు జామ్‌నగర్ నుంచి అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

భారత్ మిగ్ విమానం పాకిస్తానీ విమానాన్ని కూల్చివేసింది.

భారత మిగ్ విమానం పాకిస్తానీ విమానాన్ని తరుముకొని వెళ్లి సిక్కాకు 15 కిలోమీటర్ల దూరంలో కూల్చి వేసినట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు.

డాకానుండి 3 విమానాల్లో 325గురు విదేశీయులు కలకత్తా రాక

కలకత్తా, డిశంబరు 12 : మూడు బ్రిటిష్ రాయల్ విమానదళ విమానాలలో 325 మంది విదేశీయుల మొదటి జట్టు నేడు ఇచ్చటకు వచ్చారు.

నేటి ఉదయం మూడు రాయల్ విమాన దళ విమానాలు కలకత్తానుండి ఢాకాకు వెళ్ళాయి. వీటిలో మొదటి విమానంలో 100 మంది, రెండవ విమానంలో 105 మంది, మూడవ విమానంలో 120 మంది ప్రయాణికులు ఉన్నారు.

వీటిలో ఒక విమానం మళ్లీ ఢాకా వెళ్లింది. దానిలో తుది జట్టు విదేశీయులు వస్తారు.

వివిధ ప్రాంతాలనుండి సింగపూర్‌కు వచ్చిన రాయల్ విమానదళ విమానాలు నేటి ఉదయం కలకత్తాకు వచ్చాయి. ఇవి ఉదయం 8 గంటలకు ఢాకాకు బయలుదేరి వెళ్ళాయి.

—:o:—

రాష్ట్రంలో మరో ఏడుగురి అరెస్టు

హైదరాబాద్, డిశంబరు 12 : భద్రత రక్షణ చట్టం క్రింద రాష్ట్రములో మరో ఏడుగురిని అరెస్ట్ చేసినట్లు నిన్న ఇచ్చిన అధికారికంగా తెలిసింది.

వీరిలో నల్గొండలోను, జడ్చర్ల, నరంగల్, విశాఖలో ఒక్కొక్కరిని అరెస్ట్ చేశారు. వీరితో కలసి రాష్ట్రములో మొత్తం 29 మందిని అధికారులు అరెస్ట్ చేశారు.

పాక్ బలహీనతకు, సైనికపాలకుల అతిశయానికి అమెరికాదే బాధ్యత

ప్రధాని ఇందిరాగాంధి ప్రకటన: ఏదేశంపైనా దురాక్రమణ ఉద్దేశం భారత్‌కు లేదని వివరణ

న్యూఢిల్లీ, డిశంబరు 12 :

కమ్యూనిజంపై పోరాటంపేరుతో పాకిస్తాన్‌కు సైనిక సహాయంచేసి, తర్వాత ఆ దేశంలో ప్రజాస్వామ్యం అణచివేతకు దోహదం చేయడంద్వారా పాకిస్తాన్ బలహీనంకావడానికి అమెరికా బాధ్యురాలయిందని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు ప్రకటించారు.

ఆయుధ సహాయం కారణంగానే పాకిస్తాన్ పాలకులు అతిశయంతో వ్యవహరిస్తూ, తమ ప్రజలను గురించి పట్టించుకోవడం లేదని శ్రీమతి గాంధి అన్నారు. తమ ప్రజల ప్రజాస్వామ్య వాంఛలను నిరాటంకంగా అణచివేయ వచ్చునని వారు భావించారని ఆమె అన్నారు.

పాకిస్తాన్‌ను గాని, దాని ప్రజలను గాని భారత్ ఎన్నడూ తన శత్రువులుగా పరిగణించలేదని, వాస్తవానికి కొద్ది మంది పాలకుల చేత అణచివేయబడి, దోపిడీకి గురి అవుతున్న పాకిస్తాన్ ప్రజల పట్ల భారత ప్రజలకు ప్రగాఢమైన సానుభూతి కలదని ఆమె వివరించారు.

వాస్తవ పరిస్థితిని పాకిస్తాన్ ప్రజల ముందు వుంచితే, తమ దేశ నిర్మాణానికి వారు ప్రజాస్వామ్య పంథాను ఎన్నుకుని దారిద్ర్యం నుంచి విముక్తులు కాగలరన్న నమ్మకం తనకు గలదని ఆమె స్పష్టం చేశారు.

ముందున్నవి గడ్డు రోజులని శ్రీమతి గాంధి ప్రజలను హెచ్చరిస్తూ, కృత నిశ్చయంతో, సమైక్యతతో పరిస్థితిని ఎదుర్కొనాలని కోరారు.

మన సైనికులు సరిహద్దులను పరిరక్షిస్తున్నారని, మొత్తం దేశం వారి పట్ల గర్విస్తున్నదని , మొత్తం దేశం వారికి అండగా వున్నదన్న హామీని కూడా మనం వారికి ఇవ్వాలని ఆమె అన్నారు.

బంగ్లాదేశ్ ఇప్పుడు వాస్తవ మయింది. పాకిస్తాన్ సైన్యం ఆ విషయం గుర్తించి తమకు తాను బంగ్లాదేశ్ విడిచి పోవాలి. దీని వల్ల బంగ్లాదేశ్ ప్రజలతో పాకిస్తాన్ నిజంగా సుహృద్భావానికి అవకాశం కలిగించవచ్చు అని ఆమె పేర్కొన్నారు.

[illegible] తప్పకుండా నిర్దిష్టమైన [illegible] చేసే వాళ్ళ మనకు ఎంత మాత్రం లేదని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ఇక్కడ పేర్కొన్నారు.

ఇక్కడ రామలీలా మైదానంలో [illegible] గమైన బహిరంగ సభలో ప్రధాని ప్రసంగిస్తూ, విదేశీ భూభాగం ఆక్రమించు కోవాలన్న ఉద్దేశం కూడా భారత్‌కు ఎంతమాత్రం లేదని పునరుద్ఘాటించారు.

ఈ విషయమై భారత్‌కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ప్రచారం సాగుతున్న దుష్ప్రచారాన్ను ఈ విషయం స్పష్టంచేయగోరుతున్నానని ఆమె అన్నారు.

మన స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకొనడం కోసం మాత్రమేకాక, ఇంకా అణచి వేతకు గురిఅవుతున్న ప్రజల స్వాతంత్ర్య సిద్ధికి కూడా భారత్ పోరాటం జరుపుతున్నదని ఆమె అన్నారు.

మన స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకొనడం కోసం మాత్రమేకాక, ఇంకా అణచి వేతకు గురిఅవుతున్న ప్రజల స్వాతంత్ర్య సిద్ధికి కూడా భారత్ పోరాటం జరుపుతున్నదని ఆమె అన్నారు.

అమెరికా నిధానాన్ని ఆమె నిశితంగా విమర్శిస్తూ, బంగ్లాదేశ్ ప్రజల ప్రజాస్వామ్య కాంక్షను దారుణంగాఅణచివేస్తున్న పాక్ ప్రభుత్వాన్ని అమెరికా బలపరుస్తున్నదని, దీని అనుసరించి 1950 తరువాత దాంలో కమ్యూనిస్టు వ్యతిరేక పేరుతో అమెరికా పెట్టుకుంటున్న పొత్తులోని నిజస్వరూపం ప్రదర్శిత మవుతున్నదని శ్రీమతి ఇందిర ఉద్ఘాటించారు.

కమ్యూనిజంను ఎదుర్కొనే పేరిట పొత్తును ఏర్పాటు చేసుకునే దేశం ప్రజాస్వామ్యాన్ని, న్యాయాన్ని ఎలా అణచి వేస్తూ

(మిగతా 4 వ పేజీలో)

కార్గిల్ రంగంలో మరికొన్ని పాక్ చౌకీలు స్వాధీనం

జమ్మూ, డిసెంబరు 12 : కార్గిల్ రంగంలో భారత్ సేనలు తమ పురోగమనం కొనసాగిస్తున్నవని తిత్వాల్‌కు దక్షిణంగా మరి కొన్ని శత్రు చౌకీలను స్వాధీనం చేసుకున్నవని, ఇంతవరకు 21 పాక్ చౌకీలు స్వాధీనం అయినవని, ఈ రంగంలో మనం 15 కిలోమీటర్ల భూభాగం ఆక్రమించామని అధికార ప్రతినిధి ఒకరు నేడిక్కడ తెలిపారు.

యూరీ రంగంలో పీర్ పంజాల్ పర్వత భారతీయ దళాలపై శత్రు సేనలు పెక్కు దాడులు చేసినవని,వాని శత్రువుకు విశేష నష్టం కలిగించి ఈ దాడులన్నింటినీ విజయవంతంగా తిప్పి కొట్టడం జరిగిందని అ ప్రతినిధి తెలిపారు.

అక్కడ భీషణ పోరాటం సాగుతున్నట్లు తాజా సార్తలవల్ల తెలుస్తున్నది.

భారత మిగ్‌విమానాలు పాకిస్తానీ విమానాన్ని కూల్చి వేసింది.

చాంబ్ రంగంలో భారత్ సేనలు శత్రువుపై ఒత్తిడి కొనసాగిస్తున్నవి. చాంబ్‌కు ఉత్తరంగా జరిహద్దున భారత పటంలో గల దేనాపై శత్రు సేనలు దాడి చేసినవి. దాని ఆ దాడులను తిప్పి కొట్టడం జరిగింది.

భారత సేనలు పూంచ్ రంగంలో పరి మూడు చౌకీలు స్వాధీనం చేసుకున్నవని హాజీ పీర్ నుంచి కోటి వెళ్లే మార్గం పై అధికారం కలిగి వున్నవని అధికార ప్రతినిధి చెప్పారు. అయితే శత్రువులు ఈ ప్రాంతంపై నాలుగయిదు సార్లు దాడులు జరిపారు కాని, వారిని వెనుకకు తరిమి వేయడం జరిగింది. తర్వాత భారత సేనలు విజయవంతంగా మూడు సార్లు దాడులుజరిపి, శత్రువులకు భారీనష్టం లగించినవి.

మన సేనలు నియాల్కా రంగంలో కొన్ని శత్రు స్థావరాలు పై దాడి చేసినవి. ఏమాలు అందలేదు.

ఈ రంగంలో చరోటి వద్ద జరిగిన బాంబుల యుద్ధంలో భారత సేనలు మూడు పాకిస్తానీ టాంకులను ధ్వంసం చేసినవి. అని పోర్ఘర్‌కు ఆగ్నేయంగా ఆరు కిలోమీటర్ల దూరంలో వున్నవి.

పోఖాబానాపక్ రంగంలో ఉదాంద్రా' టకియా ఖాచ్కారీల వద్ద రెండుపాక్ చౌకీలను భారత సేనలు స్వాధీనపరచుకున్నవి.

యుద్ధం ప్రారంభమయిన తర్వాత మొదటి సారిగా భారత సేనలు నిన్న , నేడు పంజాబ్ రంగంలో రంగ్‌దాలా, హెరోక్, ముజామ్‌ల వద్ద మూడు సరిహద్దు చౌకీలను స్వాధీనపరచుకొన్నవి.

ముజిబ్‌నగర్‌గా డాకా పేరు మార్పు

జెస్సోర్, డిశంబరు 12 : బంగ్లాదేశ్ ప్రభుత్వం ఢాకా నుంచి వ్యవహరించడం ప్రారంభమైన తరువాత, ఢాకా పేరును ముజిబ్‌నగర్‌గా మార్చవచ్చు.

ప్రధానమంత్రి శ్రీ తాజుద్దీన్ నిన్న ఇక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ, పై విషయంలో ఇంతవరకు నిర్ణయం తీసుకోలేదు కాని షేక్ ముజిబుర్ రహ్మాన్ పట్ల ప్రజలకు గల ప్రగాఢ ఆదరాభిమానాలకు నిదర్శనగా ఢాకాకు ముజిబ్‌నగర్ పేరు పెట్టడం ప్రజలకు సంతోషకరమైన విషయమని ప్రభుత్వానికి తెలియచేశారు.

తాత్కాలిక అధ్యక్షుడు శ్రీ నజ్రుల్ ఇస్లాం మాట్లాడుతూ బంగ్లాదేశ్ ప్రభుత్వానికి తన కార్యాలయాలను జెస్సోర్‌కు మార్చే ఉద్దేశం లేదని చెప్పారు.



కాశ్మీర్ ముఖ్యమంత్రి సాదిక్ మృతి

కొత్త ముఖ్యమంత్రిగా మీర్‌ఖాసిం నియామకం

జమ్ము, డిసెంబరు 12 : కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ జి. ఎం. సాదిక్ నేటి ఉదయం శ్రీనగర్‌లోని ఆసుపత్రిలో మరణించినందువల్ల, రాష్ట్ర కొత్త ముఖ్యమంత్రిగా సయ్యద్ మీర్‌ఖాసిం గవర్నర్ శ్రీ భగవాన్ సహాయ్ నియమించారు.

జమ్ము రేడియో స్టేషన్ నుంచి గవర్నర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రిగా శ్రీ ఖాసిం నేటి సాయంత్రంలోగా ప్రమాణ స్వీకారం చేయగలరని ప్రకటించారు.

ముఖ్యమంత్రి శ్రీ సాదిక్ నేటి ఉదయం 10.15 గంటలకు శ్రీనగర్‌లోని వైద్య విద్యా, పరిశోధనలకు సంబంధించిన పోస్టు గ్రాడ్యుయేట్ సంస్థలో గుండె సంబంధమైన వ్యాధివల్ల మరణించారు. ఈయన పిత్తాశయ సంబంధమైన వ్యాధికి చికిత్స నిమిత్తం క్రిందటి నెల 24 న లూ ఆసుపత్రిలో చేరారు.

శ్రీ సాదిక్‌పట్ల గౌరవ సూచకంగా నేడు ఢిల్లీలోను, వివిధ రాష్ట్రాల రాజధానులలోను పతాకాలను అవనతం చేశారు.

భారత సైనిక విజయ సారథులు

ఏర్—మార్షల్ ఎం. ఎం. ఇంజనీర్
(ఎ. ఒ. సి. ఇన్—సి. పశ్చిమ మండలం)

లెఫ్టినెంట్‌జనరల్ కె.పి. కాండెత్
(జి. ఒ. సి. ఇన్—సి. పశ్చిమ మండలం)

లెఫ్టినెంట్ జనరల్ జె.ఎస్. అరోరా
(జి. ఒ. సి. ఇన్—సి. తూర్పు మండలం)

శాంతికాలంలో ఎంత పోర్పు, మనోనిగ్రహం అవసరమో, యుద్ధ కాలంలో కూడా అంత అవసరమే. మన దేశంలో మతకలహాలు, యితర అశాంతి పరిస్థితులు కల్పించాలనే దురుద్దేశంతో పశ్చిమ పాకిస్తాన్ ప్రభుత్వం అనుమానాలు, పుకార్లు పుట్టించడానికి శక్తివంచన లేకుండా ప్రయత్నం చేస్తుంది. వారు పన్నిన వలల్లో మనం చిక్కుకోకూడదు. దేశంలో ఐక్యత, ఆదర్శదీక్ష మనం గట్టిగా నిలబెట్టుకోవాలి.

— ఇందిరా గాంధి

మెషినరీ అండ్ టూల్సు

ప్రిసిషన్ గ్రైండర్లు, షేపర్ కట్టింగు (మరియూ గాని లేక వివరుతో గాని పని చేయుంచ బడ్డవి) పర్ఫరేటింగ్, డై స్టాంపింగ్, బెంచ్ వైస్, కత్తులు, డ్రిల్లింగులు, డ్రిల్ చక్కర్, వాల్వు రీపేసరు, గ్రైండర్లు, మేజర్లు, ఆటోమేటిక్ హాక్సా, మరియు అన్నిరకములైన యితర యంత్రములు రొక్క మరియు లేక తేలిక వాయిదాల చెల్లింపు పద్ధతిన మాజీద్ సిద్ధముగానున్నవి. స్టాకులుండి అమ్మబడును. మరియు అన్ని పరిమాణాలలో ప్రింటింగు నీలిండర్లు కూడా అమ్మబడ్డవు. మెనర్స్ అపిటర్స్ మెషిన్ టూల్సు (మద్రాస్) (హైకోర్టు ఎదుట) నెం. 1, రంగయ్యనాయుడు వీధి, మదరాసు—1. వారికి వ్రాసి వివరములు తెలిసికొనవచ్చును.

ఏజెన్సీ వర్కర్లు కావలెను

అంబ్యులెన్సుగా ముఖ్యపట్టణాలలో పనిచేయుటకు, 18—25 సం. వయస్సు గలవారు కావలెను. ఫ్లూయింగ్ ఖర్చులు భరించి జీతం రు 170 నుండి 240 వంద ఉండును. వాళ్ళు రోజులలో పనిచేయుచున్న పరిమునకు 50 పై. పోస్టల్ స్టాంపులు (బంగ్లాదేశ్ 5 పై. స్టాంపులో) పంపగలరు. స్టాంపులు జతపరచనివి, జవాబు ఇవ్వ సాధ్యంకాదు. హైదర్ ఆర్ట్స్, ఆర్ట్స్ కాలేజీ రోడ్డు, ప్రొద్దుటూరు. ఏ. పి.

PERSONAL

సతతోత్సవపురం సానటోరియం రజతోత్సవము. 1971 సం. డిశంబరు 27 సోమవారమునాడు జరుపబడును. ఈ సానటోరియమలో చికిత్సపొందినవారికి అందరికి మా హృదయపూర్వకమగు ఆహ్వానము. దయతో పేరు, వ్రమ్మత చిరునామా, ఇక్కడ మీరు చికిత్స పొందిన సంవత్సరము ఈ దిగువ చిరునామాకు తెలియజేయ ప్రార్థన. మీకు రజతోత్సవ సంచికతో ఆహ్వానపత్రిక పంపబడును.

స్టాఫ్, సతతోషపురం సానటోరియం, 66, ఎమ్మూరు హై రోడ్డు, మదరాసు—8. టెలిఫోను: 20389

తిరువూరు గ్రామపంచాయతి

టెండరు నోటీసు

Roc No 1862/71 A2 9 12.71

కృష్ణాజిల్లా తిరువూరు గ్రామ పంచాయితీ యొక్క ఆరోగ్య సిబ్బందికి 1971—72 సం.నకు కాకీ ఖర్దరు యూనిఫారము దుస్తులు కుట్టి మరియు పాదరక్షలు మన్నులు చేయుటకున్నూ, మరియు లూప పంచాయితీ పరియూలో రిక్షా పెంగు వాళ్ళు వగైరా పనులు (15 ఎస్టిమేట్ల విలువ రు.68000) చేయుటకు సీల్డు టెండర్లు 28.12.71 తేదీ సాయంకాలము 4 గంటలకు శ్రీ క్రింది సంతకము చేసిన వారిచేగాని లేక వారి అనుమతి పొందిన వారిచేగాని స్వీకరించబడును. సదరు టెండర్లు అదే రోజు సాయంత్రము గం 4—30 లకు హాజరైన టెండరు దార్ల సమక్షములో తెరువబడును. డిపాజిట్లు, మరియు మిగిలిన వివరములు ఆఫీసు పని చేయు కాలములో తెల్సుకొనవచ్చును.

తిరువూరు, 9.12.71. } బి. వరదరాజులు, కార్యనిర్వహణాధికారి.

సి.పి.డబ్ల్యు.డి., హైదరాబాద్

సవరణ

విశాఖపట్నం బి. హెచ్. పి. వి. ఎడ్డ ఆదన నివాస గృహములను (ఇందుకు సంబంధించి IV వ టెండరు నివాస గృహములు 12 టిప్పి మరియు IIవ టెండరు నివాస గృహములు 72 నెంబర్లుకు లోనైనవున యెలక్ట్రికల్ పనులు యేర్పాటు చేయుటకై టెండర్లు అందుకొను తేది 17—11—71నుండి 18—12—71 వరకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, (ఎలక్ట్రికల్) సెంట్రల్ ఎలక్ట్రికల్ డివిజన్, సి.పి.డబ్ల్యు. డి. 5—9—186 హౌసింగ్ రోడ్, హైదరాబాద్—1 వారిచే పాడింపబడినది. ఎస్టిమేటు ఖరీదు రు. 48169, టెండరు ఫారము సెట్టు ఒకటికి రు. 5—15 ఎంతున తేది 16—12—71 వరకు చెల్లించి పొందవచ్చును. ఇతర షరతులు లోగడ ప్రకటింపబడినట్లుగానే వుండగలవు.

davp 635 (1280)/71

తిరుమల, తిరుపతి దేవస్థానములు

టెండరు నోటీసు

శ్రీ వెంకటేశ్వర స్వామివారు మరియు శ్రీ పద్మావతి అమ్మవార్లు ఫోటోలు చెక్కబడిన బంగారు లాకెట్లు తయారు చేయుటకుగాను, లేబరు చార్జీలను మాత్రము తెలియజేస్తూ, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, టి. టి. దేవస్థానములు, తిరుపతి వారికి తేది 20—12—71 నాడు సా: 4 గంటలకు మించక చేరువట్లు సీల్డు టెండర్లు దాఖలుచేయ గోరబడుచున్నవి.

ప్రతి టెండరువెంట ఎర్నెస్టుమొత్తము క్రింద రు. 1500 జతపర్చి పంపవలెను.

కావలసిన సుమారు పరిమాణము, టెండరు షరతులు, మరియు కావలసిన యితర వివరములు పొందగోరువారు దరఖాస్తుపై ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు. టి. టి. దేవస్థానములు, తిరుపతి వారిమండి ఉచితముగా పొందవచ్చును.

తిరుపతి. తే 2—12—71. } ఎం. చంద్రమౌళి రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు

ఆపరేషన్ సర్కిల్ :: అనంతపూరు

టెండరు నోటీసు

ఈ క్రింది సంతకముదారునిచే (i) సామగ్రి సప్లయి చేయుటకు మరియు (ii) ఈ సర్కిల్‌నకు చెందిన సెంట్రల్ స్టోర్సు/గుంతకల్లునందుగల తుక్కు సామగ్రి 'ఉన్నది ఉన్నట్లే ఉన్న వద్దతిపై' విక్రయించుటకు టెండర్లు కోరబడుచున్నవి. ఈ టెండరు కూపుమీద స్పెసిఫికేషన్ నెం..... దాఖలునకు ఆఖరు తేదీ.....పూర్తి ఎర్నెస్టు డిపాజిట్ సొమ్ముక్రింద..... డిమాండ్ డ్రాఫ్ట్ జతపర్చబడియున్నది. నిబంధనలు షరతులు అంగీకరించడమైనది' అని వ్రాసి పంపవలెను. (i) వ అయిటమునకు ఎదురుగా నుండు టెండర్లు తేది 30—12—71 మ. 2 గంటలవరకు అందుకొనబడును (ii) వ అయిటమునకు ఎదురుగా నుండు టెండర్లు తేది 7—1—72 మ. 2 గంటలవరకు అందుకొనబడును. ఈ టెండర్లు ఆ యా తేదీలందు హాజరైయున్న టెండరర్లు లేక వారి అధికారముగల ప్రతినిధుల ఎదుట సా. 4 గంటలకు తెరువబడును.

(i) సామగ్రి సప్లయి

స్పెసిఫికేషను SE/O/ATP	సామగ్రుల పేరు	సుమారు పరిమాణం.
P 104/71	3½—6" వి చానల్ క్రాస్ ఆర్మ్స్	5000 నెంబర్లు
P 105/71	ఎల్. టి. 3 అంగిల్ క్రాస్ ఆర్మ్స్	6000 నెంబర్లు
P 106/71	ఎల్. టి. సింగిల్ అంగిల్ క్రాస్ ఆర్మ్స్	2000 నెంబర్లు
P 107/71	ఓ. ఎస్. స్టే సెట్లు—ఆంకర్ స్టేట్లు లేకుండా	6000 నెంబర్లు
P 108/71	పోస్టు యూనిట్లు— 15 అంస్	7000 నెంబర్లు
	—డిటో— 30 అంస్	3000 నెంబర్లు
P 109/71	స్టీలు పర్లిదరు	షెడ్యూలు ప్రకారము
P 110/71	టి. డబ్ల్యు. ఆల్మైరాలు మరియు పెట్టెలు	—డిటో—
P 111/71	టి. డబ్ల్యు. టేబుల్సు & చేర్స్	—డిటో—
P 112/71	సిలికేజర్	1000 కేజీలు
	(ii) సామగ్రి అమ్మకము	
P 113/71	కాపర్ కండక్టర్లు	షెడ్యూలు ప్రకారము
P 114/71	రాగి తుక్కు	3.5 మెట్రిక్ టన్నులు
P 115/71	ఎ. సి. ఎస్. ఆర్. స్క్రాప్, జి. ఐ. స్క్రాప్	3 మెట్రిక్ టన్నులు
P 116/71	ఖాళీ సిమెంటు గోనెలు	15000 నెంబర్లు
P 117/71	పైర్లు మరియు ట్యూబుల తుక్కు	200 నెంబర్లు
P 118/71	ఎల్. డి. ఆయిల్	షెడ్యూలు ప్రకారము

సాధారణ షరతులు :—

టెండర్లు పెట్టదలచినవారు, సామగ్రి పూర్తి వివరములు మరియు టెండరు ఫారము షరతులు గల టెండరు స్పెసిఫికేషన్‌లు పొందదలచిన యెడల వారు స్పెసిఫికేషన్ ఒకటికి రు. 5—15 వంతున చెల్లించి, సూపరింటెండింగ్ ఇంజనీరు—ఆపరేషన్, అనంతపూరువారి ఆఫీసునుండి టెండరు తెలువబడు తేదీనాటి ముందు దినము వరకు పని దినములలో ఏనాడైనను ఉ. 11 గంటలనుండి సా. 4 గంటలవరకు పొందవచ్చును. అందుకై చెల్లించవలసిన సొమ్మును పనియార్థరు రూపములోగాని, లేక క్రాస్డ్ డిమాండ్ (డ్రాఫ్టు ((క్రాస్ చేయబడ్డ అకౌంట్ పేయీ ఎండార్సుమెంటు లేకుండా) చీఫ్ అకౌంటెంట్, ఎక్సుటెండిపరు/ఆఫీస్ ఆఫ్ ది సూపరింటెండింగ్ ఇంజనీరు, ఆపరేషన్, అనంతపూరు వారికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అనంతపూరునందు చెల్లింపబడునట్లు తీసి పంపవలెను. పోస్టల్ ఆర్డర్లు మరియు చెక్కులు అంగీకరించబడవు.

ఏ కారణములను తెలుపకుండా యీ క్రింది సంతకముదారు యే టెండరునైనా లేక అన్ని టెండర్లనైనా నిరాకరించు అధికారమును రిజర్వు చేసికొనియున్నారు. టెండరు స్పెసిఫికేషనులను పోస్టు ద్వారాగాని లేక వారి యే విధముగాగని, అవసరముగా చేరిన ఎడల, అట్టి అవసరములకు యీ ఆఫీసు బాధ్యత వహించదు. ఒక్కొక్క స్పెసిఫికేషన్ క్రింద చెల్లించబడిన సొమ్ము యే స్థితిలోగాని తిరిగి జమ యివ్వబడదు.

తే. కృష్ణమూర్తి, సూపరింటెండింగ్ ఇంజనీరు, ఆపరేషన్: అనంతపూరు.

ఆర్డరు: 'Operation' నెం: 319

ఆంధ్రసచిత్రవారపత్రిక చదవండి

వీలునామా రిజిస్ట్రేషన్

(Will Case No. 1 of 1971)

గుంటూరుజిల్లా పెదకాకాని తాలూకా పల్లెకోన శివారు రాచూరు గ్రామ కాపురస్తులు శ్రీ రాజామాణిక్యరావు వెంకట సాయంత్రరావు బహద్దరు జమీందారుగారి భార్య శ్రీమతి మాణిక్యారావుసుభద్రాయమ్మగారు తమ తదనంతరం యీ క్రింది ఏర్పాట్లలో వ్రాసినట్లు అనగా రాచూరు గ్రామములోని యీపదస్తావేజు ఆమె అనంతరం ఆమె అల్లుడు గారైన శ్రీ మేకా కోటేశ్వరాద్రి అప్పారావుగారు స్వాధీనపర్చుకుని రత్తు కుమారుడు సిద్ధార్థి వెంకటసూర్యం డేయరావు తరపున గార్డియనుగా వ్యవహరించుచూ వైనరు మేజరు అయిన వెంటనే అప్పగించుటయున్నూ తన సోదరియైన పాట్లపల్లి వెంకట నరసమ్మగారిని ఆమె జీవిత కాలము వరకు రత్తు కుమారుడు పోషించు ఏర్పాటు యున్నూ నెల నెలా గవర్నమెంటు వారి వలన రావలసిన పెన్షను సదరు రత్తు కుమారుడు సిద్ధార్థి వెంకట సూర్యాండేయరావు అనుభవించుటయున్నూ

రాచూరు గ్రామములోని పెట్ట మాగాణి భూములను (అనగా రు. 36.73) ఆమె మనుమరాళ్ళున్నూ శ్రీ మేకాకోటేశ్వరాద్రి అప్పారావుగారి కుమార్తెలున్నూ అయిన సునీల రాజ్యలక్ష్మమ్మ, ఆముక్త మాల్యత, అపరాజితులు, తన మనుమరాలున్నూ పాట్లపల్లి రాఘవరావుగారి ద్వితీయ పుత్రిక సుజాతల ఉపయోగం నిమిత్తం శ్రీ మేకాకోటేశ్వరాద్రిఅప్పారావుగారున్నూ వారి భార్య విమలాదేవిగారున్నూ సదరు పైన తెలిపిన యీపదస్తావేజు ట్రస్టుగా ఏర్పాటు చేయుచూ సదరు ట్రస్టు ఆస్తికి ఎగ్జిక్యూటర్సుగాను ట్రస్టీలుగాను, కలిసిగాని ఎవరికి వీలున్నప్పుడు వారు వేర్వేరుగా గాని వ్యవహరించుచూ ట్రస్టు ఆస్తిని స్వాధీన పర్చుకుని పై మైనర్లకు ఏర్పాటు కాబడిన ఆస్తులలోని అయివేజాన్నూ వారి వివాహ కాలమునాటికి సదరు ఆస్తులను విక్రయించిన యెడల విక్రయ ప్రతిఫలము ఏరూపము లోనున్ను సదరు ఆ ప్రతిఫలమున్నూ విక్రయించని యెడల సదరు భూమిని దాని మీద ఆదాయమున్నూ దాన విక్రయాది సమస్త అర్హతలతో చెందచేయుటకు ఈ క్రింది ఏర్పాట్లుగా వింపబడినట్లున్నూ

రాచూరు గ్రామం తాలూకా డిని 172 యు. 5.19 పె. 208 యు 3.80 డి. నెం 174/2 బి యు. 18 వరకి యు 8.67ట్లు (హె. 3.50.85 చ.మీ.) మునీల రాజ్యలక్ష్మమ్మగారి కిన్నీ రాచూరు గ్రామం తాలూకాడి.నె152యు7.00(హె2.83.27 చ. మీ.) ఆముక్తమాల్యతకున్నూ, రాచూరు గ్రామం తాలూకా డినెం. 152 యు. 13.34 డి.నెం. 206 యు 5.70 వరకి యు19.04(హె 7.69.48 చ.మీ.) ఆపరాజితకున్నూ డి నెం 174/1 యు 1.84 డి.నెం 174.2 ఎ యుం.18 వరకి2.02 (81.73 చ.మీ) పాట్లపల్లి సుజాతకున్నూ ఏర్పాటు గావించబడినది.

పేర్లు ఆంధ్రాబ్యాంకులోను మద్రాసు స్టేటుబ్యాంకులోనుగల నిల్వయున్న మొత్తము ధనముకు శ్రీ మేకాకోటేశ్వరాద్రి అప్పారావు ఎగ్జిక్యూటరుగా వ్యవహరించుచూ సదరు ధనమును తీసుకుని యీ క్రింది ఏర్పాట్లు చేయుటకున్నూ రాచూరు గ్రామకాపురస్తుడు తూములూరి వెంకటకృష్ణశాస్త్రి గారికివెయ్యి రూపాయిలున్నూ శ్రీ మేకాకోటేశ్వరాద్రిఅప్పారావు గారికి తోచిన విధముగా విద్యాభివృద్ధి నిమిత్తము విద్యా సంస్థలకు ఆరు వేల రూపాయిలున్నూ మిగతా నిల్వయున్న మొత్తములో ఆమెకు పరిచర్యలు చేసిన వారిన్నీ కౌకర్లకున్నూ వారి వారి అర్హతలు బట్టి ఎగ్జిక్యూటివ్ గారికి తోచిన రీతిగా సంక్రమింప చేయుటకున్నూ మిగిలిన మొత్తమును రత్తు కుమారునికి చెందచేయుటకున్నూ

రావలసిన బాకీలు యితర యావత్తు స్థిరాస్తులు ఆమె రత్తు కుమారునికి చెందు పట్లుగాను మొదలగా గల పంగతులలో 1971 సం అక్టోబరు నెల 17వ తేదీన మద్రాసులో ఒక వీలునామా వ్రాసినట్లున్నూ దరిమిలా ఆమె ఆ వీలునామా రిజిస్టరు చేయక చనిపోయినట్లుగా చెప్పుచూ సదరు వీలునామా రిజిష్టరీ నిమిత్తము 1971సం డిశంబరు నెల 1 తేది ఆమె అల్లుడైన శ్రీ మేకాకోటేశ్వరాద్రిఅప్పారావుగారు దాఖలు చేసి,

సదరు వీలునామా ఉత్పత్తి విషయమై 1972 సం. జనవరి నెల 8వ తేది పగలు 11 గంటలకుఖట్టపల్లిలోని జిల్లా రిజిస్ట్రారువారి ఆఫీసులో విచారణ జరుపుట నిమిత్త ఆక్షేపించు కక్షిదారులు తమ తమ పక్షి సాధనములతో స్వయముగాగాని అధికారము పొందిన వకీలు ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలుపుకొన వచ్చును.

సాక్ష్యములు సమర్పించుటకోరువారు వారుందా తేదీకి పది రోజులు ముందుగా హాజరయి సమర్పించుకొని వచ్చును.

ఎ. వెంకటేశ్వరరావు, B Com LL

సబ్‌రిజిస్ట్రారు, ఖట్టపల్లి, సబ్ రిజిస్ట్రారుఆఫీసు, 3—12—1971.

క్రాఫ్ట్స్‌మెన్ కోర్సులు

గవర్నమెంటు ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారిచే జరుపబడు అగ్రికల్చర్‌లో యర్, హయ్యర్ గ్రేడు పరీక్షలకు తెలుగులో 3నెలలు శిక్షణ. ఈ కోర్సు ప్యాసైనవారు అగ్రికల్చరల్ డిపార్టుమెంటులోను, హైస్కూళ్లు నందు పంచాయితీ సమితులలోను, క్రాఫ్ట్ టీచర్స్ ఫీల్డ్‌మన్ మను ఎనిచేసి నెలకు రు 150 నుంచి 250 రకుగ జీతము పొందవచ్చును. అర్హత 8వ తరగతి ప్యాసు, ఎస్. ఎస్. ఎల్. సి., పి. యు. సి., మెట్రిక్ ప్యాసు లేక ఫెయిల్ అయిన విద్యార్థినీ విద్యార్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. ఉద్యోగము గ్యారంటీ.బోర్డులు కలదు. వయస్సులో నిమిత్తము లేదు. అనంతపూర్, మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు, నెల్లూరు, కర్నూలు, హైదరాబాద్, వరంగల్లు, కడప, శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరం మొదలగు సెంటర్సులలో పరీక్షలకు హాజరుకావచ్చును. వివరములకు అప్లికేషనుకు రు. 1—50 ఎం. ఓ. చేసి పొందవచ్చును.

ప్రిన్సిపాల్, M. వెంకటరమణ. టెక్నికల్ టీచర్సు ట్రైనింగ్ సెంటర్, మెయిన్ రోడ్, రాజోలు, తూ. గో. జిల్లా.

సి పి. డబు డి.విశాఖపట్నం

ఈ క్రింద వివరించిన పనికి భారతప్రెసిడెంటు తరపున సీలు చేసిన బిడ్డు టెండర్లను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, విశాఖపట్నం సెంట్రల్ డివిజన్, సెంట్రల్ పి. డబ్ల్యు. డి. 6—53—4 వాల్తేర్ అపార్టుమెంట్స్, విశాఖపట్నం —3 వారు సి. పి. డబ్ల్యు. డి. లో గుర్తింపబడిన, అర్హత గల కంట్రాక్టర్లనుండి మరియు ఎం. ఇ. ఎస్. ,రైల్వేస్, రాష్ట్ర పి. డబ్ల్యు. డి లలో తగిన తరగతులకు చెందిన కంట్రాక్టర్లనుండి 29.12.1971 మ. 3 గంటలవరకు కోరుతున్నారు. టెండరు ఫారములు పి. పి. డబ్ల్యు. డి కి టెండనటు వంటి కంట్రాక్టర్లకు వారు యాభై వేల రూపాయల విలువకు తక్కువ లేకుండా పనులను సంతృప్తికరంగా నిర్వహించినట్లు ఆయా శాఖాధికార్లనుండి ఒక సర్టిఫికేటు దాఖలు చేసినప్పుడు మాత్రమే జారీ చేయబడును.

పని పేరు:— భారత్ హెచ్‌ఎల్ అండ్ వెజల్స్ లిమిటెడ్‌కు విశాఖపట్నం వద్ద టవున్ షిప్ నిర్మాణము. 72 నెంబర్లు అదనపుటైపు II క్వార్టర్లు మరియు 12 నెంబర్లు అదనపు టైపు IV క్వార్టర్లు నిర్మాణము. సబ్‌హెడ్: ఎక్స్‌టర్నల్ వాటర్‌సప్లై, శానిటరి కనెక్షన్స్

అంచనా విలువ: రు. 32371

ధరావతు: రు. 810.

టెండర్లు అదే రోజు సా.3—30 గంటలకు తెరచెదరు. ధరావతు డబ్బును స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో జమచేసి చెలానా రసీదును గాని లేక రిజర్వు బ్యాంకు గ్యారంటీ యిచ్చిన ఒక షెడ్యూలు బ్యాంకునుండి డిపాజిట్ అట్ కాల్ రసీదును గాని తీసి టెండరుకు జత పర్చి పంపవలెను. టెండరు ఫారములు, షరతులను ఈ క్రింది సంతకపుదారుని ఆఫీసుతో రు. 5.15 లు చెల్లించి (సదరు రూపాయల పదిహేను పైసలు మాత్రము— తిరిగి యివ్వబడదు) 27—12—1971 వరకు తీసుకొనవచ్చును.

ధరావతు సొమ్ము చెల్లించని కంట్రాక్టర్ల టెండర్లు నిరాకరించబడును.

ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు, వైజాగ్ సెంట్రల్ డివిజన్.

ఆంధ్రప్రదేశ్ లో

లఘుపరిశ్రమలు

అభివృద్ధి అవకాశాలు

ప్రపంచ బ్యాంకుపరిశీలన

హైదరాబాద్, డిశంబరు 12 : ఆంధ్రప్రదేశ్‌లో లఘుపరిశ్రమల రంగం పరిస్థితి మదింపు చేసి, ప్రపంచ బ్యాంకు సహాయం చేయదగు రంగాలను గురించి పరిశీలించటానికి భారత లఘుపరిశ్రమల కమిషనర్ కోరుపై ప్రపంచ బ్యాంకు, స్వీడన్ అభివృద్ధి బ్యాంకు ప్రతినిధులు ఈ నెల ఏడవ తేదీనుండి 10వ తేదీ వరకు హైదరాబాద్‌లో చర్చలు జరిపారు.

ఈ ప్రతినిధివర్గం హైదరాబాదులో ఉన్న మూడు రోజులలో పలు సంస్థలు సందర్శించారు. అవేక సంస్థల ప్రతినిధులతో చర్చలు జరిపారు. రాష్ట్రంలో లఘుపరిశ్రమల రంగం అభివృద్ధికి సంబంధించిన ఆర్థిక సంస్థలతో వీరు చర్చలు జరిపారు.

—:o:—

కలకత్తా నుంచి తూర్పు భారత్ ప్రాంతాలకు సారవిమాన సర్వీసులు

న్యూఢిల్లీ, డిశంబరు 12 : భారత పౌర విమాన సర్వీస్ వారు నేటి నుంచి కలకత్తా నుంచి తూర్పు ప్రాంతం కేంద్రాలకు విమాన సర్వీసు మామూలుగా ప్రారంభించారు. అత్యంత పరిస్థితి దృష్ట్యా గతవారం ఈ సర్వీసులు రద్దు చేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

(పజాపనుల శాఖ(ప్రాజెక్టు)విభాగము)

పొదంపాడు ప్రాజెక్టు

గోదావరి వ్యాలీ సర్కిల్ నెం. II

దరూర్ కాలనీ, జగిత్యాల తాలూకా

కరీంనగర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్.

టెండరు నోటీసు నెం.5/జివిసి II

1971-72 కి 2 వ సవరణ

పై టెండరు నోటీసుకు ఈ క్రింది సవరణ చేయడమైనది.

ఒరిజినల్ టెండరు నోటీసులోని 3 వ బిటము— అనగా కి.మీ. 52.83 (పై. 32/6+455) వద్ద కోరట్ల వాగుకు అడ్డముగా 12 అ×12 అ. గలిగిన 5 వెంట్లుతోఆర్. సి. సి. కాలమ్ పైపన్ నిర్మించుటకు, కాలువ త్రవ్వకము స్ట్రక్చర్‌అప్రోచ్ ఎగ్జిట్‌లలో ఎంబాంక్‌మెంట్ పనులతో పాటు చేయు పనికి సంబంధించి టెండర్లు స్వీకరించు ఆఖరు తేది 31.12.1971 సా. 4 గంటల వరకు మరల పొడిగించబడినది. టెండర్లు అదే రోజు సా. 4.30 గంటలకు తెరచెదరు.

దరిమిలా టెండరు డాకుమెంట్ల అమ్మకము మునకు చివరి తేదీ కూడ 20.12.1971 సా. 3 గంటల వరకు— పొడిగించబడినది. ఆపక్షి గలిగియుండి లోగడ దరఖాస్తు చేయువి టెండరర్లు టెండరు డాకుమెంట్లను పొందవచ్చును.

ఇతర అన్ని షరతులలో మార్పు లేదు.

పి. ఎస్. రామకృష్ణరాజు, సూపరింటెండింగ్ ఇంజనీర్, జి. వి. పి. II జగిత్యాల. తేది. 7—12—1971.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటి బోర్డు

లోయర్ సీలేరు హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీము

టెండరు నోటీసు

NO. SE/LS/DCC/JEP/2(74/71—1 Dated 6-12-71

ఈ క్రింద వివరించిన సామగ్రి సరఫరా నిమిత్తము ఈ క్రింది సంతకపుదారునిచే సీలువేసిన టెండర్లను 5—1—1972 సా: 3 గంటల వరకు స్వీకరించబడి అదే రోజు సా 4 గంటలకు హాజరైన టెండరర్ల సమక్షమున తెరచెదరు.

వ.నెం.	సామగ్రి వివరములు	క్వాలిటి	క్వాంటిటి	చేర్చవలసిన వదేశము
1.	జి. ఐ. పైపులు 6 అం.	హెవీ	1000RMS	ఎస్. ఓ. ఆర్. నర్సీపట్నం రైల్వే స్టేషన్ (దక్షిణమవ్వలివే)
2.	జి. ఐ. పైపులు 4 అం.	డ్యూటీ	1000RMS	
3.	జి. ఐ. బెండ్స్ 4 అం.		50 నెం	
4.	జి. ఐ. యూనియన్స్4 అం.		10 నెం	
5.	జి. ఐ. టీస్ (అన్ ఈక్వల్)4"×2"		25 నెం	
6.	జి. ఐ. వైర్‌గేజి (1/100మెష్) ఆన్ స్టాండర్డ్ విడ్త్		100RMS	

రెడీ స్టాకులనుండి గమ్యస్థానమునకు చేర డెలివరీ యిచ్చుటకు టెండర్లు తెలియ పర్చవలెను. డెలివరీలో ఆలస్యమునకు వారమునకు అరశాతం పెనాల్టి చెల్లించుటకు గ్యారంటీ యివ్వవలెను. పై నిబంధనను సంతృప్తి పర్చగలిగినవారే టెండర్లు తెలియజేయగలరు.

చెల్లింపులు :—ఇవ్వవలసిన ధరలో 90 శాతము మొత్తము సామగ్రి సరియైన స్థితిలో అందిన 30 రోజులలోగా చెల్లించబడును. మిగతా 10 శాతం మొత్తం గ్యారంటీ పీరియడు అయిన తర్వాత యివ్వబడును.

ఇవ్వవలసిన ధరలో 100 శాతం మొత్తమును 60 రోజులు క్రెడిట్ అనుమతి యిస్తూ బ్యాంకు మీద బిల్సు ఆన్ ఎచ్చేంజి ద్వారా మంజూరు యివ్వబడును. లేదా ఆర్డరు విలువలో 10 శాతం విలువను గ్యారంటీ పీరియడు 6 నెలలు అంతకుమించిన వ్యవధి (12 నెలలు)తో బ్యాంకు గ్యారంటీ యివ్వవలెను.

ధరావతు :—సామగ్రి విలువలో 1 శాతం మొత్తమును ధరావతు క్రింద స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, సర్వీసట్టం బ్రాంచి మీద ప్రాజెక్టు అకౌంట్సు ఆఫీసర్, ఎస్. ఎస్. హెచ్. ఇ. స్కీము, మోతుగూడెం వారి పేర్న డిమాండు డ్రాఫ్టు ద్వారా చెల్లించవలెను. సెక్యూరిటీ డిపాజిటు:— విజయము పొందిన టెండరర్లు ఆర్డరు విలువలో 2 శాతమును, టెండరు అంగీకారపుటుత్తర్వు అందిన 10 రోజులలోగా చెల్లించవలెను.

ప్రత్యేక స్పెసిఫికేషన్లు యివ్వబడవు. ధరావతు డబ్బు చెల్లించినట్లున్నూ, కె. సి. ఎస్. సి. లోన్లు చెల్లింపు షరతులు, నిబంధనలను ఆమోదించినట్లు కూడా పై తప్పక వ్రాయవలెను. ఆ విధంగా వ్రాయని టెండర్లు ఎట్టి బేరమాడకనే త్రిప్పి పంపి వేయబడును.

టెండర్లు 60 రోజుల వరకు ఆమోదించుటకు వీలుగా చెల్లగలవు. టెలిగ్రాఫిక్ టెండర్లు అంగీకరించబడవు.

కారణము వివరించకుండానే ఏ టెండరునైనను లేక అన్నింటిని నిరాకరించే హక్కు ఈ క్రింది సంతకపు దారునికి కలదు.

(సం) సూపరింటెండింగ్ ఇంజనీర్, డామ్ కన్‌స్ట్రక్షన్ సర్కిల్, లోయరు సీలేరు ప్రాజెక్టు, మోతుగూడెం.

చాంబ్‌లో శత్రు టాంకులను నేలమట్టం చేసిన భారత సైనికుని సాహసం

మున్నార్ నదివద్ద శనివారం నాడు 17 నర గంటలపాటు తీవ్ర పోరాటం: మన సైనికులను చూడగానే పాక్ సైనికుల పరారీ

మున్నావర్‌తాని తూర్పు తీరంనుంచి, డిశంబరు 12 : చాంబ్‌రంగంలో మున్నావర్‌తాని నది తీరంలో నిన్న భారత్— పాక్ సేనల మధ్య పదిహేడున్నర గంటలసేపు హోరాహోరీ పోరాటం జరిగినప్పుడు భారత సైనానికి చెందిన ఒక సైనికుడు తాను ఒక్కడే శత్రు టాంకులు అయిదింటిని ధ్వంసం చేసిన ఉదంతం తెలియవచ్చిందని పి. టి. ఐ. యుద్ధ వ్యవహారాల విలేఖరి వ్రాస్తున్నారు.

భారత్ మీదకు ఈ రంగంలో మొన్న ఉదయం పెద్ద ఎత్తున దాడికి తరలివచ్చిన పాక్ సేనలను భారత సేనలు నిన్నటి పోరాటంలో తరిమి తరిమి కొట్టాయి. శత్రుసేనలు ఇప్పుడు మున్నావర్‌తానీనది పశ్చిమతీరానికి చాలా దూరం ప్రాంతానికి ఉపసంహరించుకున్నారు. భారత ఎదురు దాడిలో శత్రు సేనలకు అపారమైన సైనిక నష్టం వాటిల్లింది. ఆరు టాంకులు ధ్వంసమైనాయి. ఈ టాంకులన్నీ చైనాలో నిర్మితమైనవే.

అయిదు శత్రు టాంకులను ధ్వంసం చేసిన భారత సైనికుని పేరు రైఫిల్‌మాన్ నరబహదూర్ చౌత్రి అని తెలిసింది. రైఫిల్‌మాన్ చౌత్రి ఒక్కడే 3.5 శతఘ్నితో శత్రు టాంకులను నాశనం చేశాడు. చౌత్రి ఒకదాని తరువాత ఒకటిగా రాకెట్లను ప్రేల్చాడని ప్రతిసారీ కూడా ఒక టాంకుకు ఆ రాకెట్ తగిలి టాంకు ధ్వంసమయినదని దళాధిపతి తెలిపారు.

భారత సైనికుల చరిత్రలో ఇది అపూర్వమయిన విజయమని సైనికాధికారులు వర్ణించారు.

భారత సైనిక దళాలు విమాన దళం అండతో మొన్న సాయంకాలమే ఎదురు దాడి ప్రారంభించి నిన్న తెల్లవారు జామునకు నది తూర్పు తీరంలో శత్రు నిర్మూలనం కావించారు. భారత సైనిక దళాల శత్రు నిర్మూలన చర్యలను పి. టి. ఐ. విలేఖరి అగ్రశ్రేణి కందకాలలో నుంచి గమనించారు.

శత్రు విమానాలు శతఘ్నులు, నదీ తీరానికి 500 గజాల దూరంలో ఉన్న కందకాల పైగా గుండ్లు వర్షాన్ని కురిపించాయి. ధ్వంసమైన టి—59 టాంకులను నది పశ్చిమ తీరంలో ఇనుక మేటలమీద వదలి పెట్టి పోయారు.

పదివేల మంది సైనికులలోను, 150 టాంకులు, 73 భారీ శతఘ్నులలోను శత్రువు జరిపిన దాడిని భారత టాంకు దళాలు, విమాన దళాలు త్రిప్పికొట్టాయి.

పి. టి. ఐ. విలేఖరి నది తీరానికి వెడుతున్నప్పుడు దారిలో పదాతి దళాలు కూర్చి వేసిన పాక్ శాబర్‌జెట్ విమానం శిథిలాలు కన్పించాయి. ఈ శిథిలాలు ఆరు పర్లాంగుల మేర చెల్లాచెదురై వున్నాయి.

ఈ ప్రాంతంలోని భారత సైన్యాధికారి విలేఖరులతో మాట్లాడుతూ పాకిస్తానీ దళాలు డిశంబర్ 3వ తేదీన ఇక్కడ దాడిని ప్రారంభించాయన్నారు. 36 గంటలసేపు మన వేపు తీవ్రాతితీవ్రంగా గుండ్ల వర్షాన్ని కురిపించారని, తర్వాత తతఘ్నులు, టాంకులతో పెద్ద ఎత్తున మన అగ్రశ్రేణి స్థానాలపై దాడి జరిపారని ఆయన చెప్పారు.

వారి దాడిని మనం పలుసార్లు త్రిప్పికొట్టాము. అయితే వారు సైనికులు పద్ధతిలో దా

ఛాంబ్‌లో పాక్ సేనకు పరాజయం

మునవర్‌తావి పశ్చిమతీరానికి తరిమివేత:

కార్గిల్ రంగంలో 19 పాక్ చౌకీలు కైవసం

జలంధర్, డిసెంబర్ 12 :

ఛాంబ్ రంగంలో మునవర్‌తావినదివద్ద జరిగిన భీషణ పోరాటంలో భారత సైనిక దళాలు పాకిస్తానీ సైనిక దళాలకు భారీనష్టం కలిగించి, నది పశ్చిమ ఒడ్డుకు త్రిప్పికొట్టాయి.

గత 24 గంటలలో ఇక్కడ సంకుల సమరం జరిగింది. ఇప్పుడు నయాచోర్ సమరం జరిగింది. ఒకరి స్థావరాలను మరొకరు స్వాధీనం చేసుకొనడం, తిరిగి ఎవరి స్థానాలను వారు గెలుచుకొనడం ఇలా ఒకటికి రెండు సార్లు సంభవించింది. మన దళాలు శత్రుదళాలకు భారీ నష్టం కలిగించాయి. నదికి తూర్పు వైపున జరిగిన యుద్ధంలో పాకిస్తానీ దళాలు బదు టాంకులను కోల్పోయాయి.

విమాన దళం మద్దతుతో శత్రు దళాల నిబ్బరాన్ని మనం పూర్తిగా దెబ్బతీశాం. తత్ఫలితంగా అవి నదికి అవతలి ఒడ్డునకు పారిపోయాయి అని పదాతి దళం పశ్చిమ విభాగం అధిపతి లెఫ్టినెంట్ జనరల్ కె.పి. కాండెత్ నిన్న సాయంత్రం చాంబ్‌రంగంలో పర్యటించి వచ్చిన అనంతరం పత్రికా విలేకరులకు తెల్పారు.

కార్గిల్ రంగంలో 13620 అడుగుల ఎత్తునగల మరొక పాక్‌చౌకీని మనవారు స్వాధీనం చేసుకున్నారు. ఈ ప్రాంతంలో ఉన్న మొత్తం 22 లేదా 23 పాక్ చౌకీలలో ఇంతవరకు 19 చౌకీలు మన దళాల ఆధీనంలోకి వచ్చాయి.

పూంచ్‌రంగంలో మొన్న రాత్రి 11—30 గంటలకు మన దళాలు సంగీచెక్రీ, జంగిల్ చెక్రీ అనే మరో రెండు చౌకీలను కైవసం చేసుకున్నాయి. వీటిని స్వాధీనం చేసుకొనడంతో హాజిరా—కోట్లేం మధ్య శత్రువు కమ్యూనికేషన్ సదుపాయాలను మన దళాలు ఇప్పుడు దెబ్బతీయగల స్థితిలో ఉన్నాయి.

పాకిస్తానీ విమానాలు ఈ మధ్యాహ్నం 1—28 గంటలకు జమ్ము విమానాశ్రయం మీద, 2—15 గంటలకు శ్రీనగర్‌విమానాశ్రయంమీద దాడిజరిపాయి. వాటిని తరిమి వేయడం జరిగింది. విమానాశ్రయాలకు ఎలాంటి నష్టం సంభవించ లేదు.

పశ్చిమ రంగంలోని మిగతా ప్రాంతాలలో మొన్నటికి నిన్నటికి పరిస్థితిలో పెద్ద మార్పు ఏమీ రాలేదని లెఫ్టినెంట్ జనరల్‌కాండెత్ చెప్పారు.

పాకిస్తానీ భూభాగంలో మూడు వైపుల దూరాల గల షైన్‌కోట మొన్న మన దళాల అదీనంలోకి వచ్చింది. అది యిప్పటికీ మన అదీనంలోనే ఉంది.

నరా, మదోపూర్‌ల మధ్య సియాల్‌కోట రంగంలో మొన్నటి నుంచి ప్రశాంతంగా ఉన్నది. ఒక చోట జరిగిన పోరాటంలో మాత్రం మన దళాలు చెక్కుచెదరని స్థితిలో ఉన్న పాకిస్తానీ పాటన్‌టాంకును, 30 తుపాకులను మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నాయి.

కార్గిల్ రంగంలో, భారతీయ సైన్యం 19 చౌకీలను యింతవరకు స్వాధీనం చేసుకున్నది. ఈ ప్రాంతంలో మరవై రెండో లేక ఇరవై మూడో చౌకీలు వున్నవి. వీగతా వాటిని కూడా స్వాధీనం చేసుకునేందుకు పోరాటం సాగుతున్నది.

ఊరీరంగంలో, డిశంబరు 9—10 తేదీల మధ్య రాత్రి కంజల్వాన్‌కు ఈశాన్యంగా సరిహద్దులోని దూదీగాయ్‌పైన భారత సైన్యం జరిపిన దాడిలో 16 మంది శత్రు సైనికులు నిహతులైనారు. బారాముల్లాకు ఆగ్నేయంగా 21 కి.మీలో వున్న కురలిపై శత్రుదాడిని త్రిప్పికొట్టటం జరిగింది.

భారత సైనికులు పూంచ్ వద్ద తమ స్థితిని పదిల పరచుకొనుటకు గుట్టలపైన రెండు ఉన్నత స్థానాలను స్వాధీనం చేసుకోవటం వలన అక్కడి నుంచి శత్రువుల కమ్యూనికేషన్‌లైన్‌లు పరికించే వీలు ఏర్పడింది.

చాంబ్‌రంగంలోని అర్నియా ప్రాంతి, శత్రువుపై ఎదురుదాడి ప్రారంభించబడింది. భారత్ సైనికులు అనేక మంది శత్రు సైనికులను వధించిన మీదట శత్రుసైన్యాన్ని మునావర్‌తావి పడమర ఒడ్డుకు తరిమి వేయటంలో కృతకృత్యులైనారు.

పాక్ మిరాజ్ విమానం ధ్వంసం

భారతీయ "నాట్" విమానాలు, పాక్ సైమానిక దళానికి చెందిన ఒక మిరేజి విమానాన్ని ధ్వంసం చేశాయి.

మునావర్‌తావి తూర్పు తీరాన పాక్ సైనికుడొకడు అంటూ ఒక్కడు కూడా లేకుండా పోయారు.

7 పాకిస్తాన్ టాంకు ధ్వంసం

భారతభద్రతాస్థితి మెరుగుదల కోసం నిన్న రాత్రి, సంబా—పటాన్‌కోట్ రంగంలో జరిపిన దాడులలో శత్రువుకు చెందిన 7 టాంకులు ధ్వంసం చేయబడినవి. టాంకు విధ్వంసకరమందు పాతరను తాకటంతో ఒక భారత దళానికి చెందిన టాంకు కూడా ఒకటి ధ్వంసం అయింది.

ఫిరోజ్‌పూర్ రంగంలో రాజమహాలాం హుస్సేనీవాలా, మాందోట్, మువజ్జమ్‌లపై శత్రువులు గుండ్లవర్షం కురిపించారు.

భారతీయ సైనికులు మూమ్‌దోట్, జలాలాబాద్‌లకు ఎదురుగావున్న రెండు శత్రు చౌకీలను స్వాధీనం చేసుకున్నారు.

నిన్న తెల్లవారు జామున పాకిస్తానీ కరాచీ ఒకటి ఫజిల్కాపై దాడి చేయగా, త్రిప్పికొట్టటం జరిగింది.

బార్మేర్ రంగంలోని నయాచోర్ ప్రాంతంలో భారత సైనికులు ఇంతకు ముందే కొన్ని పాకాలను స్వాధీనం చేసు

పోలిష్ కమ్యూనిస్టు పార్టీలో తీవ్రమైన మార్పులు

వార్సా, డిశంబరు 12 : పోలిష్ కమ్యూనిస్టుపార్టీ అగ్రనాయకత్వంలో నిన్న తీవ్రమైన మార్పులు జరిగాయి. దీనితో పార్టీ కొత్త నాయకుడు శ్రీ ఎడ్వర్డ్ జియొరెక్ ప్రతిపాదించిన విస్తృత ప్రాతిపదికగల సంస్కరణ ప్రణాళికను పార్టీ గట్టిగా ఆమోదించినట్టయింది.

పార్టీ విధాన నిర్మాణ విభాగమైన పోలిట్ బ్యూరో నుంచి పోలిష్ దేశాధ్యక్షుడు లోనెక్ గైరాన్‌కియూతో, విదేశాంగ మంత్రి స్టెఫాన్ జెర్జిచోవ్‌స్కీలను తీసివేయడం జరిగింది.

మొన్న రాత్రి పార్టీ ఆరవ మహాసభ కేంద్ర సంఘాన్ని ఎన్నుకున్నది. శ్రీ జియొరెక్ విధానమైన నేతనాలు, జీవన ప్రమాణాల పెంపుదల, దేశ ఆర్థిక వ్యవస్థ కాస్థవంతంగా గట్టిగా బలపర్చే పెక్కుమంది కూడా కేంద్ర సంఘంలో వున్నారు.

కొమిల్లా రంగంలో శత్రు నిర్మూలనం

అసంఖ్యాకంగా పాక్ సైనికుల హతం

కలకత్తా, డిశంబరు 12 : కొమిల్లా రంగంలోని అష్టాప్—హాజిగంజ్ ప్రాంతంలో చిక్కుపడిన పాకిస్తానీ సైనికులందరూ పోరాటంలో హతం కావడమో, బందీకావడమో జరిగింది.

తూర్పు ప్రాంతం సైనిక దళం ప్రతినిధి ఈ విషయాన్ని నిన్న రాత్రి తెలియజేస్తూ, భారత సైనిక దళాలు, ముక్తివాహిని దళాలు శత్రు అవశేషాల తుడిచివేత కార్యక్రమాన్ని చేపట్టినప్పుడు అనేకమంది శత్రు సైనికులు హతమయిన రని అన్నారు. 23వ పంజాబ్ బెటాలియన్ సైనికాధికారి మరో 400 మంది పాక్ సైనికాధికారులు, సైనికులు ఈ చర్యల సమయములో మనకు బందీ అయినారని అన్నారు. పెద్ద ఎత్తున మందుగుండు సామగ్రి, ఆయుధాలు కూడా మనకు దొరికాయి అని ఆయన చెప్పారు.

గుజరాత్ పట్టణాలలో విమానదాడి హెచ్చరికలు

అహమ్మదాబాద్, డిశంబరు 12 : అహమ్మదాబాద్‌లో నిన్న రాత్రి 8 గంటల 35 నిముషాలకు విమాన దాడి హెచ్చరిక చేయబడింది.

సుమారు అదే సమయంలో, భుజ్, జామ్‌నగర్, రాజకోట, వోఖాలలో కూడా విమాన దాడి హెచ్చరికలు వినిపించబడినవి. బరోడాలో కూడా ఈ విధమైన హెచ్చరిక జరిగింది.

రాజస్థాన్ సరిహద్దులో ఆక్రమించిన పాక్ ప్రాంతాలలో పౌరపాలన

సైన్యం పర్యవేక్షణలో నెలకొల్పుతున్నట్లు రాజస్థాన్ ముఖ్యమంత్రి వెల్లడి

జైపూర్, డిసెంబర్ 12 :

రాజస్థాన్ సరిహద్దు వెంబడి పశ్చిమ పాకిస్తాన్‌లోని ఆక్రమిత ప్రాంతాలలో, పౌరపాలన వ్యవస్థను విస్తరించడం జరుగుతుందని రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ బర్కతుల్లాఖాన్ నిన్న ఇక్కడ తెలియజేశారు.

శ్రీఖాన్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఈ ప్రాంతాలలో పౌర పాలన వ్యవస్థ సైన్యం అధికార పర్యవేక్షణ క్రింద ఉంటుందని తెలియజేశారు.

ఆక్రమిత ప్రాంతాలలోని ప్రజల గౌరవాన్ని వారి ఆస్తులను పరిరక్షించవలసిందిగా పౌర అధికారులకు తాము చెప్పామని ఆయన తెల్పుతూ, గూఢచారి కార్యకలాపాలకు విధ్వంస కార్యకలాపాలకు దిగకుండా ఉంటే, అక్కడి ప్రజలను ఏ విధంగాను బాధించటం జరుగదని నేను హామీ ఇవ్వగలను అని ఆయన పేర్కొన్నారు.

పరిహద్దు ప్రాంతాలను కొన్ని అగ్రశ్రేణి స్థావరాలను సందర్శించి ఇక్కడకు తిరిగివచ్చిన శ్రీ ఖాన్, శత్రువులు పారిపోతున్నారని తెలియజేశారు. వారు పోరాటం అత్యధికంగా జరుపు తలపెట్టేవది జైసల్మేర్ రంగంలోని లాంగేవాలాలో అని అయితే అక్కడ వారిని చితకగొట్టటం జరిగిందనీ, ఆయన అన్నారు. పాపం వారు,భారతీయులను అమాంతం తెలియకుండా ఎదుర్కొంటామని ఊహించారు గాని అలా జరుగలేదు.

భారతీయ సైన్యం చేత చిక్కి, యుద్ధ ఖయిదీలుగా తీసుకొనబడిన వారిపట్ల, జెనీవా ఒప్పందమనుసరించి సాదరంగా వ్యవహరించటం జరుగుతున్నదని ముఖ్యమంత్రి అన్నారు. గాయపడిన యుద్ధ ఖయిదీలకు ఆసుపత్రిలో చికిత్స జరుగుతున్నదని చెప్పారు.

భారత్ పట్టిన మృతుల సంఖ్య, గాయపడినవారి సంఖ్య చాల స్వల్పమని అన్నారు.

విలేకరుల ప్రశ్నలకు జవాబిస్తూ, లాంగేవాలాపై దాడి జరపటంలో, పాకిస్తానీ సైన్యం లక్ష్యం, జైసల్మేరును పట్టుకోవటం అని, బార్మేర్‌కు రోడ్డును విచ్ఛిన్నం చేయాలనికూడా మరొక లక్ష్యమున్, ఆయన అన్నారు.

పాకిస్తానీ విమానాలు ప్రధానమైన నిర్మాణాలు కేంద్రాలు వేనికి కూడా ఏపాటి నష్టం కలిగించలేకపోయాయి. లక్ష్యాన్ని కొట్టటంలో వారికి నేర్పు పూజ్యం. వారు బాంబులు వేయగలిగింది ఇసుక దిబ్బలమీద మాత్రమే అని ఆయన అన్నారు.

శత్రు విమానాలు పూరికే బాంబులను కిందపడవేయటమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు కనిపిస్తున్నది అని అన్నారు.

రాజస్థాన్‌లో భారత పదాతి దళాలు, వైమానిక దళాల సిబ్బంది సాధించిన ఘన విజయానికి వారిని అభినందిస్తున్నాను అన్నారు రాజస్థాన్ ముఖ్యమంత్రి.

వారి ప్రశంసనీయమైన కార్యాన్ని అభినందిస్తూ పదాతి, వైమానిక దళాల ప్రధానాధిపతులకు లేఖలను తాము వ్రాస్తున్నట్లు చెప్పారు.

—:o:—

న్యూఢిల్లీ, డిసెంబరు 12 : వార్తాపత్రికల యజమానులు తమకు యిష్టమైనప్పుడల్లా పత్రికల ధరలు పెంచకుండా చిరోధించటానికి కేంద్రప్రభుత్వం అధికారాలను స్వీకరించినట్లు తెలుస్తున్నది.

జనరల్ నియాజీ ఢాకాలోనే వున్నారట

ఢాకా, డిశంబరు 12 : పాక్ సైన్యం తూర్పు ప్రాంత విభాగం అధిపతి లెఫ్టినెంట్ జనరల్ ఎ. కె. నియాజీ, తాము పశ్చిమ పాకిస్తానుకు పారిపోయినట్లు, న్యాయించిన వార్త, అబద్ధం అని నిరూపించినట్లు శుక్రవారమునాడు ఇక్కడ "హోటల్ ఇంటర్ కాంటినెంటల్" లో తమ ఉనికి జరిగ్గతం చేయడానికి కనిపించారు.

"నా సైనికులను నేను విస్మరించి పారిపోను" అని జనరల్ నియాజీ విలేకరులతో అన్నారు.

"నా సేనలకు నాయకత్వము వహిస్తూ, ఇంకా తూర్పు పాకిస్తానులోనే ఉన్నానని వారందరికీ తెలియజేస్తున్నాను" అని ఆయన అన్నారు.

భారత్ దాడిలో బ్రిటిష్ నౌకకునష్టంపై ప్రధాని గాడ సంతాపం

లండన్, డిశంబరు 12 : కరాచీ రేవుపై భారత్‌నౌకాదళం చేసిన దాడులలో బ్రిటిష్ నౌకకు నష్టం వాటిల్లినందులకు ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి బ్రిటిష్ ప్రధానమంత్రి శ్రీ ఎడ్వర్‌హీత్‌కు తమ ప్రగాఢ సంతాపాన్ని అందజేశారు.

యుద్ధఖైదీలు, గాయపడిన యోధులపట్ల సహృదయం

జెనీవా ఒప్పందం పూర్తిగా పాటించగలమని భారత్ పునరుద్ఘాటన

న్యూఢిల్లీ, డిశంబరు 12 : గాయపడిన, జబ్బుపడిన సైనికులకు యుద్ధ ఖయిదీలపట్ల వ్యవహరించదగు వైఖరికి సంబంధించి, పౌరుల రక్షణకు సంబంధించి, జెనీవా ఒప్పందంలో ఉన్న నిబంధనలను భారత్ పూర్తిగా పాటిస్తున్నదని, నిన్న భారతప్రభుత్వం పునరుద్ఘాటించింది.

ఈ మేరకు అధికార ప్రతినిధి ఒకరు నిన్న ఒక ప్రకటన గావించారు.

పౌరుల ప్రాణాలను కాపాడేందుకు సాధ్యమైన చర్యలన్నింటినీ తీసుకోవలసిందిగా అధికార స్థానాలలోని వారందరికీ, ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి విజ్ఞప్తి చేశారనీ, జెనీవా ఒప్పందం నిబంధనలు అమలు జరిగేట్లు, సాంప్రదాయకమైన తన మానవకారుణ్య సంబంధమైన కర్తవ్యం అనుసరించి కృషి చేసే అంతర్జాతీయ రెడ్‌క్రాస్ కమిటీతో (ఐ. సి. ఆర్. సి.) తాము సన్నిహిత సంబంధం కూడా పెట్టుకొని ఉండగలమని ప్రకటించారనీ, సై అధికార ప్రతినిధి తెలిపారు.

భారతప్రభుత్వానికిసంబంధించినంతవరకూ గాయపడిన, జబ్బుపడిన యోధులకు సంబంధించిన యుద్ధ ఖయిదీల పట్ల చూపవలసిన ఆదరణకు సంబంధించిన, పౌరుల రక్షణకు సంబంధించిన జెనీవా ఒప్పందపు నిబంధనలన్నింటినీ, ఇదివరకే పాటించడం జరుగుతున్నదని భారతప్రభుత్వము పదే పదే స్పష్టికరిస్తూ వచ్చిందని ఆ ప్రతినిధి పేర్కొన్నారు. పాకిస్తాన్ సైనికులను యుద్ధ ఖయిదీలుగా పట్టుకున్నప్పుడల వారిపట్ల గౌరవంగాను, మానవ సహజమైన కారుణ్యంతోనూ వ్యవహరించటం జరుగుతుందని పాకిస్తాన్ సాయుధ దళాలకు అనేక దఫాలు భారత పదాతిదళ ప్రధానాధిపతి హామీ ఇచ్చివున్నారు.

ఈ హామీని భారతప్రభుత్వము మరొక మారు స్పష్టీకరించుతున్నది.

ఐ. సి. ఆర్. సి. తోను రెడ్‌క్రాస్ సంఘం సమితి (లీగ్ ఆఫ్ రెడ్‌క్రాస్ సొసైటీ)తోనూ, భారత్ సన్నిహిత సంబంధాలను పెట్టుకొని ఉంటున్నది. వారు జరిపే మానవ సహజమైన దయా పరిపూర్ణమైన కృషిలో పూర్తి సహకారాన్ని ఇస్తున్నది, అని ఆ ప్రతినిధి తెలియజేశారు.

జెనీవా ఒప్పందంలో పేర్కొనబడి ఉన్న తమ విధుల నిర్వహణలో న్యూఢిల్లీలో నెలకొల్పబడి ఉన్న ఐ. సి. ఆర్. సి. ప్రతినిధులకు అన్ని సౌకర్యాలను అందజేసేందుకు ఐ. సి. ఆర్. సి. అభ్యర్థనను పురస్కరించుకొని కొని భారతప్రభుత్వము అంగీకరించింది.

జెస్సోర్ నగరం పాక్ అధినంలోనే వున్నదట

పాక్ రేడియో వింత ప్రచారం

కలకత్తా, డిశంబరు 12 : సైబుతి బంగ్లాదేశ్‌లోగల జెస్సోర్‌ను భారత సేన ముక్తి చేసిన నాలుగు రోజుల తరువాత కూడా ఇప్పటికీ ఆ కీలక పట్టణం పాకిస్తాన్ సైన్యం ఆధినంలోనే ఉన్నట్లు పాక్ రేడియో ప్రచారం చేస్తున్నది.

పాకిస్తాన్ అధికార ప్రతినిధి ఈ పట్టణం ఇంకా పాక్ సేన ఆధినంలో ఉన్నట్లు చెప్పినట్లు, పాకిస్తాన్ రేడియో మొన్న రాత్రి ప్రసారము

ఢాకాలోని విదేశీ పౌరులను తరలించే యత్నం విఫలం

పాక్ సైనిక అధికారి అనుమతి నిరాకరణఫలితం

న్యూఢిల్లీ, డిశంబరు 12 : ఢాకాలోని విదేశీ పౌరులను తీసుకువెళ్లేందుకు వచ్చిన రెండు విదేశీవిమానాలు దిగేందుకు ఢాకాలోని అక్రమిత పాకిస్తానీ సైనిక దళాలు అనుమతి యివ్వక పోవడంతో భారతదేశం ఆ విమానాలకు సురక్షిత ప్రయాణానికి ఇచ్చిన హామీవ్యర్థం అయింది.

ఢాకా పౌరవిమానాశ్రయంపై దాడులు నిర్వహిస్తూ భారత విమానదళం ఇచ్చిన 24 గంటల వ్యవధి నిన్న సాయంత్రం 6 గంటలకు తీరిపోయింది. ఏ విదేశీప్రభుత్వం కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకోలేక పోయింది.

బ్రిటిష్ విదేశాంగశాఖ ధృవీకరణ

లండన్, డిశంబరు 12 : ఢాకాలోని విదేశీ పౌరులను తీసుకు వెళ్లేందుకువచ్చే విమానాలు దిగేందుకు ఢాకాలోని పాకిస్తానీ సైన్యాధికారి అనుమతించ లేదని బ్రిటిష్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు నిన్న ధ్రువపరచారు.

పాకిస్తాన్ హైకమిషనర్ లెఫ్టినెంట్‌జనరల్ సమ్మాద్ యూసఫ్‌ను విదేశాంగ శాఖపిలిపించి, ఢాకాలో విమానాలు దిగేందుకు అనుమతించవలసిందిగా తమ ప్రభుత్వాన్ని కోరవలసిందని ఆయనకు చెప్పినట్లు వివరించారు.

సుమారు 300 మంది విదేశీ పౌరులను తీసుకు వచ్చేందుకు ఢాకా వెళ్ళడానికి రాయల్‌విమానదళానికి చెందిన మూడు నర్‌క్యూబస్ రవాణా విమానాలు సిద్ధంగా వున్నాయి.

జనరల్‌యూసఫ్ విదేశాంగ, కామన్వెల్త్ వ్యవహారాల శాఖ కార్యాలయంలో పార్లమెంటరీ వ్యవహారాల ఉపమంత్రి శ్రీఆంతోనిరాయల్‌ను కలుసుకున్నారు.

స్థానిక దళాలు పూర్తిగా దెబ్బతినిపోయాయి.

ఈ ప్రాంతంలో భూ, సముద్ర మార్గాలను మూసివేయడం వల్ల పాకిస్తానీ సైనికులు మన దళాలకు సందలాదిగా చిక్కుబడి పోయారు.

రాబాగా అందిన సమాచారాన్ని బట్టి, 23వ పంజాబ్ దళం 30వ పంజాబ్ దళం 25వ సరిహద్దు దళం, 21వ అజాద్ కాశ్మీర్ బటాలియన్‌కి చెందిన 11 మంది అధికారులు, 16 మంది జె. సి. ఒ. లు 2000 మంది ఇతర సిబ్బంది మన దళాలకు చిక్కుబడ్డారు. వీరిలో మేజర్ ఇక్బాల్, ఆయన అడ్జుటెంట్ కూడా ఉన్నారు.

భారత్‌కు బంగ్లాదేశ్ ఉపగ్రహరాజ్యం

పాక్ రేడియో కట్టుకథ ఖండన

న్యూఢిల్లీ, డిశంబరు 12 : బంగ్లాదేశ్‌ను ఉపగ్రహ రాజ్యంగా తయారు చేయాలని భారత్ సంకల్పించినదని తాను వార్త సంపినట్లు పాక్ రేడియో వెల్లడించినవార్త నిజంకాదని ఢిల్లీలోని ఆస్ట్రేలియా రేడియో విలేకరి నిన్న ఇక్కడ పేర్కొన్నారు.

భారతీయ అధికారులు ఢిల్లీలోని ఆస్ట్రేలియా రేడియో విలేకరితో మాట్లాడుతూ, బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని నడపడానికి భారతీయ సలహాదారులు నియమించబడగలరని చెప్పినట్లు పాక్ రేడియో నిన్న ఇంగ్లీషు వార్తల ప్రసారంలో చెప్పింది.

ఇలాంటి వార్తను ఆస్ట్రేలియా రేడియో ప్రసారం చేయలేదని, ఢిల్లీలోని ఈ రేడియో విలేకరి కూడా ఇలాంటి వార్త పంపలేదనిఇది కేవలంకట్టుకథమాత్రమేనని పేర్కొనబడింది.

కోక్ బజార్ విమానాశ్రయం పూర్తిగా ధ్వంసం

విశాఖపట్నం, డిశంబరు 12 : మననౌకాదళ విభాగానికి చెందిన విమానాలు కోక్స్ బజార్, సైనిక విమానాశ్రయంపై తీవ్రమైన బాంబుల దాడులు చేసి సురక్షితంగా తిరిగి వచ్చాయి. ఈ విమాన స్థావరాలపై నేరుగా గురితప్పకుండా బాంబులు వేసి లక్ష్యాలను ధ్వంసం చేయగలిగాయి.

విమానాశ్రయంలోని విమానాలు నడిచే సిమెంటు పట్టా రోడ్డుపై బాంబులు పడి అక్కడ రోడ్డుదారి దానికి బదులుగా పెద్దబిలం ఏర్పడ్డది. ఇక యీ విమానాశ్రయం పాక్ సైనికులు పనిచేయటందుకు ఉపయోగించదు.

పాకిస్తానీ వాణిజ్య నౌకలు యితరదేశాల నౌకల జెండాలు పెట్టుకుని మారువేషంలో తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నాయి. అందువల్ల తటస్థదేశాల నౌకలను కూడా ఒకచోట ఆపి, వాటిని సోదా చేసి అందులో పాక్ సైనికులుగాని ని షేధింపబడిన వస్తువులుకాని లేవని తేలిన తరువాత విడుదల చేయటం జరుగుతున్నట్లు చైన్ అడ్మిరల్ ఫ్లాగ్ ఆఫీసర్ (తూర్పుమండలం) (శ్రీ కృష్ణన్ నిన్న ఇక్కడ పత్రికా విలేకరులకు చెప్పారు. ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, ఎం.పి. రాజగోపాలరావు, సాంబమూర్తి, లుటర సంస్థలనేకం, సినిమాతార వైజయంతీమాల, తూర్పుమండల నౌకాదళానికి ఆలి నందనలు పంపించారు.

మొన్న బంగాళాఖాతం ఉత్తర ప్రాంతంలో మన విమాన బల నౌకలు పాకిస్తానుకు చెందిన "బాకిర్" అనే నౌకను అడ్డగించి, భారతదేశంలోని ఒక రేవుకు తీసుకువచ్చాయి.

రెండు పాక్ శతఘ్ని నౌకలను మన నౌకలు స్వాధీనం చేసుకున్నాయి.

ఆకస్మికంగా దాడి జరిపేందుకు ముక్తి వాహిని బ్రహ్మపుత్రఉపనదిని దాటింది.

మన దళాలు ఇప్పుడు జెస్సోర్— ఖుల్నా రోడ్డులో పురోగమిస్తున్నాయి. కడపటి వార్తలను అనుసరించి అవి ఖుల్నాకు 24 కిలోమీటర్ల దూరంలో ఉన్నట్లు తెలిసింది.

మేఘాలనడికి తూర్పున గల పాకిస్తానీ

పాక్‌కు అమెరికా ఆయుధ సహాయం: నిక్సన్ యోచన

—సెనేటర్ ఫ్రాంక్ చర్చ్ వెల్లడి

వాషింగ్టన్, డిశంబరు 12 : "భారీ ఎత్తున" సైనిక సహాయం కోసం పాకిస్తాన్ చేసిన విజ్ఞప్తి పరిశీలన చేసే విషయం అధ్యక్షుడు శ్రీ నిక్సన్ జాగ్రత్తగా పరిశీలిస్తున్నారని సెనెటర్ ఫ్రాంక్‌చర్చ్ (డెమొక్రాట్) నిన్న వెల్లడించారు.

తమకు యీ విషయం అభిజ్ఞవర్గాల ద్వారా తెలిసిందనీ, అయితే అమెరికాఖర్చు పై పాకిస్తాన్‌కు తిరిగి ఆయుధాలు యివ్వాలన్న సంకల్పం తమకు ఎంతమాత్రం లేదని ప్రభుత్వం శీఘ్రంగా స్పష్టం చేయగలదని తాము ఆశిస్తున్నామని కూడా శ్రీ చర్చ్ అన్నారు.

వైట్‌హౌస్ పేర్కొన్నట్లుగా తాటస్థ్యం వహించడమే అధికార రీత్యా అమెరికా అనుసరిస్తున్న విధానమయినప్పటికీ పాకిస్తాన్ పట్ల అధ్యక్షుడు నిక్సన్ పక్షపాతబుద్ధి ఉన్నదన్నదిహాస్యం వాషింగ్టన్‌లో అందరికీ తెలిసిందేనని ఆయన తెల్పారు.

పోరాటంలో చిక్కుకున్న ఇరు పక్షాల వారి మధ్య తటస్థంగా ఉండే మన విధానానికి మద్దతు నిర్వడుతున్నదన్న . అందో భనకరమైన వార్తలు ఇప్పుడు అందు తున్నాయి అని శ్రీ చర్చ్ వివరించారు.

శ్రీ చర్చ్ సెనెట్ విదేశీ సంబంధాల ఉపసంఘం సభ్యులు. తమకు ఈ సమాచారం ఎక్కడ నుంచి అందిందో ఆయన వివరించ లేదు.

భారత, పాకిస్తాన్ దేశాలు రెంటికీ ఆయుధ సరఫరాల పై విధించిన నిషేధాలను కొనసాగించే సదుద్దేశ్యం అమెరికాకు ఉందా అని కూడా శ్రీ చర్చ్ అన్నారు.

లుంగీలు జెబ్
మాయుర్బ
మదరాసు పళయకాట్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
31, ఆర్మీనియన్ స్ట్రీట్, మద్రాసు-1

సక్రమంగా బ్రష్‌తో లేదా టూత్ పేస్టు ఇస్తూ దంతక్షయమును

నన్నూ పెద్ద అనే భేదం లేకుండా అనేకులు అడుగుతుంటారు. ప్రశంసా పత్రాలను పంపారు. ఈ ప్రశంసా లిమిటెడ్ వారి ఏ ఆఫీసులోనైనా మనం చూడవచ్చును. ఇదిగో! వారిలో ఒక రేమంటున్నారో చూడండి:
సహకారయముగా తయారు చేయబడిన మీ ఫోర్‌హెన్స్ పేస్టును అందు బాటులోకి తెచ్చినందుకు నేను కృతజ్ఞుడను. దీనిని నేను గత ఏ సంవత్సరముల నుండి నా ఇరుగు పొరుగు వారుకు వాడుచున్నాను. ఇది నా కర్యంత ప్రీతి పాత్రమైన దగుటచే బొంబాయిలోని నా కొద్ది మంది స్నేహితులు కూడ ఫోర్‌హెన్స్ టూత్ పేస్టును వాడుట ప్రారంభించినారు.
ఎమ్.ఎ. అనంతరావు, బొంబాయి

ఫోర్‌హెన్స్

బిల్డింగులు కట్టేవారికి రంగులు వేసేవారికి గొప్ప శుభవార్త!
మీ సిమెంట్ పెయింట్స్ ఇప్పుడు మీరే కలుపుకో వచ్చును



సిమెంట్ వాడకంలో సరిక్రొత్త పద్ధతి—బిల్డింగు మరియు పెయింట్ కాంట్రాక్టర్ల సౌకర్యానికి ఎంతో

నెరోసెమ్ వైట్ సిమెంట్ కలరెంట్ ఒక భాగమును అంతే పరిమాణములో మీ పిల్విక్రీట్ లాంటి మంచి రకపు తెల్ల సిమెంట్ మూడు భాగాలను తీసుకుని చావిళ్ల రకంగని చేస్తులా తయారయ్యే వరకు కలుపుతూ ఉండండి. ఇప్పుడా చేస్తును బ్రష్ వీలుగా ఉండేటట్లు నీళ్ళు పోసి పలుచగా తెయ్యండి.

1 నెరోసెమ్ వైట్ సిమెంట్ కలరెంట్ తెల్ల సిమెంట్‌తో కలిసినప్పుడు అది దివ్యమైన సిమెంట్ పెయింట్‌గా తయారవుతుంది. ఇది ఉపయోగించటానికి పాడుపైనది మరియు మన్నికైనది.

నెరోసెమ్ వైట్ సిమెంట్ కలరెంట్, కాలపిన సోటుకు పెద్ద మొత్తాలలో రెడీగా-కలిపిన సిమెంట్ పెయింట్‌ను తయారా తెయ్యటానికి ఉపయోగిస్తే ఖర్చు బాగా తగ్గిస్తుంది. 2

నెరోసెమ్ వైట్ సిమెంట్ తెల్ల సిమెంట్‌తో కలిసినప్పుడు వాతావరణం మరియు కీలోద్ధ స్థితులలోని మార్పుల ప్రభావం పనూత్రం ఉండదు. అందుచేత అది పెచ్చులై రాలిపోవటంగాని, పగలటంగాని జరగదు. వాతావరణం వల్ల మార్పు చెందనివరకటం చేత కడిగి శుభ్రం చేయబోవనవుతుంది. 3

నెరోసెమ్ వైట్ సిమెంట్ కలరెంట్ తెలుపు మరియు పదకొండు అందమైన ఛాయలలో 50-కిలో పై డెన్సిటీ పాలిథిన్ బాగ్స్ మరియు 5-కిలోల పై డెన్సిటీ పాలిథిన్ పిసాలలో అమ్మిస్తున్నది. 4

భారతదేశంలో మొట్టమొదటగా అమ్మిస్తోంది.

గుడ్‌లాస్ నెరోలేక్ పెయింట్స్ లిమిటెడ్
పోస్టు బాక్సు 6119, పోర్టస్ బిల్డింగ్, హోమ్ స్ట్రీట్, బొంబాయి-1.

అత్రాయ్ [illegible] లలో నిపాక్ చౌకీలు భారత [illegible] వశం

తేది 22—1—1972 [illegible] పురోగమనం:

గవి, ప్రారంభమునందు 6 నెల[illegible] శకటాల స్వాధీనం

విజంధనలతో మరొక 6 నెలల [illegible]

రేషన్ వారు అధికారమును రి[illegible] అహ్మదాబాద్, డిసెంబరు 12:

ఇనుప లేలు లేకు పట్టాలు [illegible] భూభాగంలోకి విజయ వంతంగా పురోగ

నించుటకై ఫుడ్ కార్పొరేషన్ [illegible] మంతమగుచున్నవి. ఆదివారం నాటి సమాచారం ప్రకారం

అపరేషన్స్), మద్రాసు వారిచే న్యాలు అత్రాయ్, పనేలి అనే మరి రెండు

టెండరు ఫారములు పట్టుకొన్నాయని రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి

బరు (పోర్టు అపరేషన్స్) వారు.

ఎచ్చును. ఇందుకై సెంట్రల్ [illegible]

13—12—71 నుండి [illegible]

ముఖ్య యీ ఆఫీసునకు లేదా 27—[illegible]

నాటి 27—12—71 సా: 3 గంటలకు

పిమ్ము క్రింద రు 400 (నలుగు వందల

(పోర్టు అపరేషన్స్) మదరాసు వారికి [illegible]

మరియు పెయ్యాల్డ్ బ్యాంకు మీద గానీ [illegible]

ఆర్. కె. వాధవా సాహసకృత్యం

పెరోజ్‌పూర్, డిసెంబరు 12: పూర్వ

పూర్ రంగంలో ని రాజమొహుత్తం సరిహద్దు

స్తే కేంద్రాన్ని 80 మంది జవానులతో

అరిగి స్వాధీనం చేసుకుని అసాధారణ ధైర్యసాహసాలు

ప్రదర్శించిన సరిహద్దు భద్రతా దళం అసి

స్టంట్ కమాండెంట్ శ్రీ ఆర్. కె. వధ్వా

పాకిస్తాన్ కాల్పులో మరణించారు.

నిన్న ఉదయం ఆయన పహారా చేస్తుం

డగా పాకిస్తానీయులు కాల్పులు ప్రారంభిం

చారు. శ్రీ వాధవా అక్కడికక్కడే మర

ణించారు. ఆర్గురు జవానులు గాయపడినారు.

శత్రువుపై ఆయన సాధించిన ఘన

విజయానికిబిరుదుయివ్వాలని సిఫారసుచేశారు.

కచ్ రంగంలో 150 మైళ్ల దీవి భారత్ వశం

జోధ్‌పూర్, డిసెంబరు 12 : ప్రపంచ న్యాయస్థానం ఇచ్చిన తీర్పు ప్రకారం పాకిస్తానుకు భారత్ దత్తం చేసిన కచ్ రంగంలోని 150 మైళ్ల విస్తీర్ణంగల లంక ప్రాంతాన్ని ఇప్పుడు భారత సేనలు ఎట్టుకున్నాయి.

నేటి ఉదయం 10.45 గంటల వరకు బార్మర్ రంగంలోని నయాచూర్ స్వాధీనం కోసరము పోరాటం జరుగుతూనే ఉన్నది. నలభై గంటల క్రితం భారత పురోగామి దళాలు ఇక్కడ శత్రు సేనలతో పోరాటం ప్రారంభించాయి.

నయాచూర్ ఒక ముఖ్యమైన రోడ్డు, రైలు కూడలి. దీనిని స్వాధీనం చేసుకుంటే సింధ్‌లోని హైదరాబాద్‌కు భారత దళాలను తేలికగా తరలించడానికి వీలు కలుగుతుంది.

పారిపోతున్న పాకిస్తాన్ సైనికులు తమ ఆయుధాలు, మందుగుండు సామగ్రి వదలి పారిపోవటం చేత భారీ మొత్తములో అవి భారత దళాలకు చిక్కినట్లు రక్షణమండల సైనిక కార్యాలయ ప్రతినిధి తెలిపారు.

నష్టబడిన ప్రాంతాలలో పౌర పరిపాలనా యంత్రాంగం ఏర్పాటు అయింది. ఈ యంత్రాంగం ఆయా విభాగపు సైనికాధికారులు అజమాయిషీలో పనిచేస్తుంది.

బికనీర్ సరిహద్దుకు 14 మైళ్ల ఆవలగల జిజనాట్ భారతసేనల వశమైంది.

బంగ్లాదేశ్‌లో వాస్తవాలను గుర్తించనంతవరకు శాంతి అసాధ్యం

ఉథాంట్‌కు స్వరన్‌సింగ్ స్పష్టీకరణ: పాక్‌ను ఒప్పించడమే సమితి కర్తవ్యమని ప్రకటన

న్యూయార్క్, డిసెంబర్ 12:

బంగ్లాదేశ్ ఏర్పడిన వాస్తవాన్ని అంగీకరించనంత వరకు శాంతి, మామూలు పరిస్థితుల పునరుద్ధరణ అసాధ్యమని భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వరన్‌సింగ్, సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌తోను, మరి 15 దేశాల ప్రతినిధులతోను స్పష్టంగా చెప్పారు.

శ్రీ స్వరన్‌సింగ్ నిన్న ఇక్కడ కలుసుకున్న వారిలో సోవియెట్ ప్రతినిధివర్గ నాయకుడు జాకబ్ మాలిక్, బ్రిటిష్ ప్రతినిధివర్గ నాయకుడు సర్ కొలిన్‌క్రో, భద్రతా మండలి అధ్యక్షుడు ఇస్మాయిల్ ఓల్‌కమూరా (సిరియా లియోన్), తంజిస్థు విదేశాంగమంత్రి మహమ్మద్ రియాద్, అమెరికా ప్రతినిధి వర్గ నాయకుడు జార్జి బుష్‌లు ఉన్నారు.

బంగ్లాదేశ్ ప్రతినిధివర్గ నాయకుడైన జస్టిస్ అబు సయీద్ చౌధురితో కూడా స్వరన్‌సింగ్ మాట్లాడారు.

శ్రీ సింగ్‌తోపాటు వచ్చిన శ్రీ టి. ఎన్. కౌల్, శ్రీ జి. పార్థసారథి, సమితిలో భారత ప్రతినిధి శ్రీ సమర్ సేన్‌లు పెక్కు దేశాల ప్రతినిధులను వేర్వేరుగా కలుసుకుని సంభాషణలు జరిపారు.

కాల్పులు విరమించి, సేనలు ఉపసంహరించబడాలని సమితి చేసిన తీర్మానం పట్ల ఉథాంట్‌తో మామూలు పరిస్థితులు ఏర్పడలేదని సమస్యకు పరిష్కారం మరో మార్గం కలదని సమితి కర్తలవారు క్రమముగా గుర్తిస్తున్నట్లు తెలియవచ్చింది.

బంగ్లాదేశ్‌లో వాస్తవాలను గుర్తించడం ద్వారా సమస్య పరిష్కారానికి సమితి కృషి చేయాలని వివిధ దేశాల ప్రతినిధులు భావిస్తున్నట్లు పేర్కొనబడింది.

ఘట్టో రాగానే భద్రతా మండలి సమావేశం ఏర్పాటు కావచ్చునని భావించారు. కాని పాక్ ప్రతినిధిమండలి సమావేశం జరగాలని కోరలేదు.

ఘట్టో నిన్న ఉథాంట్‌ను కలుసుకోవలసి ఉంది. కాని ఆయన తన కార్యక్రమాన్ని రద్దు చేసుకున్నారు.

ఉథాంట్‌ను, తదితర నాయకులను కలుసుకున్న తరువాత స్వరన్‌సింగ్ సంతకా గోష్ఠిలో విలేఖరులు అడిగిన అనేక ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు.

ప్రశ్న :భారత ఉపఖండంలో జరుగుతున్న యుద్ధం వల్ల ప్రస్తుతం ఏర్పడిన పరిస్థితుల్లో ఐక్యరాజ్యసమితి ఏమి చేస్తుందని మీరు భావిస్తున్నారు ?

స్వరన్‌సింగ్ : తడబడుతూ శాంతియుత పరిస్థితులు ఏర్పడాలంటే, బంగ్లాదేశ్‌లోని వాస్తవాలను విస్మరించడం అసాధ్యం.

1970 డిశంబరులో జరిగిన ఎన్నికలలో అధికసంఖ్యాక ప్రజల వోట్లతో నెగ్గిన వారితోనే బంగ్లాదేశ్ ప్రభుత్వము ఏర్పడింది. ఈ విషయాలను గుర్తించకపోతే వాస్తవాలను విస్మరించినట్లే భావించాలి. ఐక్య రాజ్యసమితి సడలింపు ధోరణి చేపట్టాలని కోరుతున్నాను.

మేము బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని గుర్తించాము. దీన్నిబట్టి బంగ్లాదేశ్‌లో భూభాగాన్ని కబళించాలన్న ఆశ మాకు లేదని విదితమవుతోంది. ఎన్నికలలో గెలిచిన వారితోనే అక్కడ ప్రభుత్వము ఏర్పాటుచేయబడింది.

బంగ్లాదేశ్‌ను గుర్తించడం ఆచరణయుక్తమైన అవసరం. డిశంబరు ఆరవ తేదీ నాటికి బంగ్లాదేశ్‌లోని అనేక ప్రాంతాలనుంచి పశ్చిమ పాకిస్తాన్ సైనిక దళాలు ఉపసంహరించబడినవి.

గ్రీక్‌నౌక అటకాయింపు

లాంబాయి, డిసెంబరు 12 : ఒపాకా నుండి కరాచీకి బయలుదేరి ఉప్పు, [illegible] తీసుకు వెళ్ళుచున్న గ్రీకు నౌకను అనుమతి లేకుండా సముద్రంలో ఎక్కడ నౌకలను నిలుపరాదని అలా లాంబాయి లక్షణకాళి ప్రతినిధి సేర్కొన్నారు.

శ్రీనగర్ ప్రాంతంలో పాక్ విమానదాడి

శ్రీనగర్, డిసెంబరు 12 : శ్రీనగర్‌కు సమీపాలలో అయిదు పాకిస్తానీ విమానాలు నేడు దాడిచేసి ఎనిమిది బాంబులు వేశాయి. పౌరులు నివసించే ప్రాంతాల్లో కూడా దాడి చేశాయి. ఆరు బాంబులు విమానస్థావరం ప్రాంతంలో పడ్డాయి. కొద్దిగా దెబ్బతిన్నది. మరి రెండు బాంబులు ప్రేలలేదు.

పౌర ప్రాంతాలపై ప్రత్యక్షత లేకుండా శత్రుమూకలు దాడి చేయడం నాలుగు రోజుల లోను యిది మూడవ పర్యాయం.

నిన్న జరిగినదాడిలో నగరంలోని పురీదుకప్పు దెబ్బతిన్నది. నాలుగు సంవత్సరాల బాలికకు గాయాలయినాయి.

నేడు 11—30 గంటలకు విమానదాడి జరిగింది. మవులాన ఆజాద్‌రోడ్డు, సోలినారమ్ మున్సిపాలిటీ, చదురా గ్రామం దాడికి గురయినాయి.

మవులాన ఆజాద్‌రోడ్డు ఒక గుండుతగిలి కాదర్‌సేక్‌కు స్వల్పంగా గాయాలయినాయి. సోలినారో ఒక యింటికప్పు దెబ్బతిన్నది. ఆ ప్రాంతంలోనే సైకిల్‌పై ప్రయాణం చేస్తున్న ఒకవ్యక్తి కొద్దిలో ప్రమాదం నుండి రక్షించుకున్నాడు. గుండుదెబ్బ తగిలి సైకిలు దెబ్బతిన్నది.

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి

న్యూఢిల్లీ, డిశంబరు 12 : సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎస్. ఎం. సిక్రీ సెలవులో వున్నందున, డిశంబరు 13 నుంచి 17 వరకు న్యాయమూర్తి శ్రీ జె. ఎం. షీలాట్ ఆయన పదవీ బాధ్యతలను నిర్వహిస్తారని నేడు ప్రకటన జరిగింది.

అమెరికా పైప్రభావం సమర్థ్య

(1 వ పేజీ తరువాయి)

న్నదో తమకు అవగతం కావటం లేదని ప్రధాని అన్నారు.

భారత్ కమ్యూనిజంను ప్రోత్సహించిందని చైనా నుండి రష్యా నుండి అనేకమంది అపరోక్షంగా ఉన్నదని భారత్‌పై విమర్శ కలదని అనుకుంటున్నారు. చైనా పెద్ద దేశమని, దానికి ఎవరు అడ్డుకోరాదని వారే నేడు ఉద్ఘాటిస్తున్నారని కూడా ప్రధాని అన్నారు.

బంగ్లాదేశ్‌లోని అమానుషకర ప్రజాసంకల్పాన్ని పాకిస్తాన్ సైనిక పాలకులు అమానుష కృత్యాలు సాగించారని, వారు భారత్‌కు శరణార్థులుగా వచ్చారని, అది చూస్తూ కూర్చోడం భారత్‌కు అసాధ్యమైన పని అని ప్రధాని స్పష్టం చేశారు. అక్కడ జరిగే పరిణామాల ప్రభావం భారత్‌పై ఉంటుంది. వారు భారత సార్వభౌమిక, ఆర్థిక, రాజకీయ జీవితానికి ఇబ్బంది కలిగించడమేకాదు: భద్రతకే యిబ్బంది కలుగచేశారు.

కొన్ని ప్రపంచ రాజ్యాలు పోలిమి ప్రదర్శించవలసిందిగా సలహా యిచ్చారు. వారి సలహా విన్నాము. దాదాపు తొమ్మిది నెలలు ఏమీ చేయకుండా ఊరుకున్నాం. భారత్ భద్రతకే ముప్పు వస్తున్నప్పుడు మేము ఏమీ చేయకుండా కూర్చోవాలని వారు ఆశించి ఉండక పోవచ్చు అని ప్రధాని అన్నారు.

ఢాకా నుండి తమిది సిబ్బంది తరలింపు విషయం ప్రస్తావిస్తూ, ఈ విషయమై అన్ని సౌకర్యాలు సమాకూర్చాలని భారత్ అంగీకరించిందని శ్రీమతి ఇందిరాగాంధి చెప్పారు.

కలకత్తా నుండి సమితి సిబ్బందితో విమాన ప్రయాణానికి భారత్ అనుమతి యిచ్చిందని అన్నారు.

పాకిస్తానీయుల అభ్యంతరం వల్ల ఢాకాలో విమానం దిగక పోగా సమితి సిబ్బందిని భారీ చేయించడంలో భారత్ అడ్డు వస్తున్నదని తప్పుడు ప్రచారం చేశారని ఆమె అన్నారు.

సమితి సిబ్బందికి తాము ఎలాంటి అవరోధం కల్పించదలచలేదన్నారు.

పాకిస్తాన్‌ను గాని, పాకిస్తాన్ ప్రజలను గాని భారత్ ఎన్నడూ శత్రువులుగా భావించలేదని ప్రధాని విస్పష్టంగా తెలియచేశారు. వాస్తవానికి పాకిస్తాన్ ప్రజలపట్ల భారత్ ప్రజానీకానికి సానుభూతి కలదన్నారు. పాకిస్తాన్ సైనిక పాలకులు అక్కడి వారిని మిలియోగించుకుంటున్నారన్నారు.

ఎట్టి పరిస్థితినయినా ఎదుర్కొనగల సామర్థ్యం ఉన్నదని, ప్రజల అభిమతాన్ని పాక్ పాలకులు పరిగణించలేదు. ఇతర దేశాల నుండి వస్తున్న ఆయుధాలు వగయిరాలవల్ల వారికి గర్వం ఏర్పడిందని అని ఆమె వివరించారు.

దాన్నివానికి యిస్తుంది పాకిస్తాన్ బలహీనమైతే అందుకు కారణం ఆయుధాలు మిత్రులు, సహాయపడే పాక్ సైనిక పాలకులకు సహాయం చేస్తూ వచ్చిన వారే ఆ దేశాన్ని బలహీనం చేయడానికి కారకులు.

ప్రజలు సమైక్యతతోను క్రమ శిక్షణతోను మెలగవలసిందిగా శ్రీమతి ఇందిరాగాంధి విజ్ఞప్తి చేశారు.

దేశరక్షణ కార్యకలాపాలలో సహకరించవలసిందిగా మన సైనికులు చలమంది మరణం పట్టడమో గాయపడడమో జరిగింది.

ముందు ఇంకా గడ్డు రోజులు ఉన్నాయి. మనకు ముప్పు తగ్గలేదు. పెరుగుతున్నది. ఈ బెడదను బలంతో ఎదుర్కొనాలి. మనం అంతా కలసి కట్టు రంగంలో ఉన్నామని సైనికులకు అండదండగా ఉండాలని ప్రధాని ఉద్ఘాటించారు.

స్వాతంత్ర్యం కోసం, న్యాయం కోసం జరిగే ప్రజాపోరాటాన్ని ఎవరు అడ్డుకోలరని ప్రధాని ప్రజల హర్షధ్వానాల మధ్య చెప్పారు.

రాక్షస కృత్యాల బారి నుండి విమోచనానికి పోరాటం జరిపే ప్రజలకు మద్దతు యివ్వాలన్న భారత్ కృత నిశ్చయాన్ని ప్రపంచంలో ఎవరు చలించ చేయజాలరని ప్రధాని అన్నారు.

సైనిక ప్రపంచంలో కొన్ని రాజ్యాలకు బలమైనది భారత్ కాక పోవచ్చు. భారత్ శక్తి సామర్థ్యాలను ఎవరు అణచి వేయలేకున్నారు. న్యాయం, ప్రజాస్వామ్య పంథాలో భారత్ తన పయనం సాగిస్తుందని ఆమె వక్కాణించారు.

—:o:—

యుద్ధంలో ఇరుపక్షాల నష్టాల వివరం

న్యూఢిల్లీ, డిశంబరు 12 : నిన్న సాయంకాలం 6 గంటలవరకు లభ్యం అయిన సమాచారం అనుసరించి ఉభయ పక్షాలకు జరిగిన నష్టాలు యీ క్రింది విధంగా వున్నవి :

	పాకిస్తాన్	భారత్
	(పశ్చిమరంగంలో)	
విమానాలు	77	37
టాంకులు	119	46
	(తూర్పురంగంలో)	
	22	6
యుద్ధనౌకలు	3	—
జలాంతర్గాములు	2	—
ఫిరంగినావలు	15	—

కుష్టియా, జమాల్‌పూర్, మైమెన్‌సింగ్‌లకు విముక్తి: వేలాది సంఖ్యలో శత్రు సైన్యాల లొంగుబాటు

రంగపూర్, దినాజ్‌పూర్ రంగంలో గయా చాందా ఫుల్బారీ, బహదూరి నామున్నగ ప్రాంతాల కైవసం

కలకత్తా, డిసెంబరు 12 :

బంగ్లాదేశ్‌లోని పశ్చిమ రంగంలో నిన్న మన సైన్యాలు ఘనవిజయాలు సాధించటంతో 'ఢాకా' కైవసానికి మార్గం మరింత సుగమమైంది. మేఘ్నానది పశ్చిమ తీరాన భైరవబజార్ నుంచి భారతీయ సైన్యాలు, ముక్తివాహిని దళాలు బాగా ముందుకు పోవటంతో యిక్కడ తూర్పుమండల సైనిక విభాగం అధికార ప్రతినిధి ఒకరు నిన్న విలేఖరులకు చెప్పారు.

'ఢాకా' చేరుకొనే జైత్రయాత్రలో మొన్న అటుయిటు వదిలిపెట్టిన కొన్ని పాక్ సైనిక స్థావరాలను నిన్న భారతీయ సైన్యాలు కైవసం చేసుకున్నాయి. అన్నిచోట్ల కూడా పెద్దసంఖ్యలో పాక్ సైన్యాలు 'దాసోహ'మన్నాయి. అనేక ఆయుధాలు, వాహనాలు, మందుగుండు భారతీయ సైన్యాలకు లభించాయి.

బంగ్లాదేశ్‌లోని అతికీలకమైన పట్టణాలు అయిన కుష్టియా, మైమెన్‌సింగ్, జమాల్‌పూర్ లకు విముక్తి కలిగించడానికి ముందు భారత సైన్యాలు, ముక్తివాహిని దళాలు నిన్న యీ ప్రాంతాలలోని పాక్ సైన్యాలను వీల్చివెండాయి.

తతిమ్మా తూర్పు రంగాలలో కూడా భారత సైన్యాల ధాటికి పాక్ సైన్యాలు నదీ తీర ప్రాంతాలకుగాని, జిల్లాలోని మారు మూల ప్రాంతాలలోకి గాని పారిపోయి తప్పించుకునే వీలులేకుండా చిక్కుపడిపోయివున్నారు.

పాక్ సైన్యాలకు భూమార్గాలుగాని, నీటి మార్గాలగాని పారి పోయే అవకాశాలు లేవు. లొంగిపోవడం వినా మార్గాంతరం లేదు. నిన్న మన సైన్యాలు సాధించిన ఘనవిజయాలతో ఢాకా సరిహద్దు నట్టుకొనడానికి నిరాటంకమైన మార్గం ఏర్పడ్డది.

నిన్నఇక్కడ తూర్పుమండల సైనిక ప్రతినిధి ఒకరు సైనికులకు నిన్న వివరాలు చెబుతూ మన సైన్యాలు నిన్న దేభ్యాయిలో సత్తాను ఉట్టిపడ్డుకోగలిగి పురోగమించాయి. భైరవబజార్ నుంచి ఇవి ముందుకు పోతున్నాయి అని అన్నారు. అయితే మన సైన్యాలు భైరవబజార్ నుంచి ఎంత తూరాన ముందుకు సాగినది ఆయన చెప్పలేదు.

మేఘ్నా నదికి తూర్పున కొమిల్లా రంగంలో పాక్ సైన్యాలుపూర్తిగా తుడిచి పెట్టుకుని పోవడమో లేదా లొంగిపోవటమో జరిగింది. గత 24 గంటల వ్యవధిలోను 13 మంది ఉన్నత సైనికాధికారులు, 16 మంది కమిషన్ అధికారులు సహా 2000 మంది పాక్ సైన్యాలు మన సైన్యాలకు దాసోహన్నాయి అని ప్రభుత్వ ప్రతినిధి వివరించారు.

చాంద్‌పూర్ మార్గములో ఈ లొంగుబాటు జరిగింది. ఈ లొంగిపోయిన దళాల్లో 25వ పంజాబ్ రెజిమెంట్‌కు 30వ పంజాబ్ రెజిమెంటుకు, 25వ సరిహద్దు పటాలానికి 21వ ఎ. కె. దళానికి చెందిన పాకిస్తానీలున్నారు.

వీరిలో 400 మందికి నాయకుడు అయిన లెఫ్టినెంట్ అసాఫ్‌అలీ సయ్యద్ మొన్ననే లక్సాం వద్ద లొంగిపోయాడు.

అనేక రకాల ఆయుధాలు సహా 200 వాహనాలు కూడా ఈ సైనిక చర్యలో మన సైన్యాలకు చిక్కుబడ్డాయి. అన్ని చోట్ల కన్నా ఎక్కువగా నిన్న జమాల్‌పూర్‌లో విజయం లభించింది. అక్కడ లెఫ్టినెంట్ కర్నల్ సుల్తాన్ అహ్మద్ సహా అతని సహాయం 581 మంది లొంగిపోయారు.

జమాల్‌పూర్ సైనిక స్థావరంపై నిన్న ఉదయం మన సైన్యాలు అమితశౌర్యపరిచిన మెరుపు దాడులను చేశాయి. మొక్కతుట్టుమంచి భరుత్పైనులనుంచి అతి సాహసకరమైన తీరులో మన దళాలు ఈ కీలక స్థావరాన్ని చేరుకుని దాడి చేశాయి. ఇప్పుడు చేయడానికి మనవాలు ప్రాదాలలో చెలగాటమాడి బ్రహ్మపుత్రనది ఉపనదులలో ఒక దానిని దాటారు. ఈ జమాల్‌పూర్‌లో పెద్ద ఎత్తున మందుగుండుసామగ్రి ఆయుధాలు దొరికాయి. ఆరు ఫిరంగులు, 105 మి. మీ. తుపాకులు 8, 106 ఆర్. సి. ఎల్. తుపాకులు 8, 72 మిషిన్ గన్‌లు, ఇంకా అనేక యితర ఆయుధాలు దొరికాయి.

రంగపూర్ దినాజ్‌పూర్ రంగంలో భారతీయ సైన్యాలు హిలీకి విముక్తి కలిగించాయి. ఇంకా ఈ ప్రాంతాల విముక్తి పొందిన ముఖ్యమైన కేంద్రాలలో గాయాబాంధా, ఫుల్‌బారి, బాహదూరియా, తుగ్గడిడి, సైదాపూర్, జైగ్రామ్, చాందాపూర్‌లు ఉన్నాయి. పాక్ సైన్యాలకు తప్పించుకుపోయే మార్గాలు అన్నీ ఈ విధంగా లేకుండా పోయాయి.

భారతసైన్యాలు నిన్న ఉత్తర బంగ్లాదేశ్‌లోని హిలీ, మైమెన్‌సింగ్ లను విముక్తం కావించాయి. పశ్చిమాన జైసాల్మేర్ రంగంలో సరిహద్దుకు 12 కిలో మీటర్ల దూరంలో వున్న పాక్ చౌకీని పట్టుకోడానికి మన సేనలు తరలి వెడుతున్నాయి. బార్మర్ రంగంలో తీవ్ర పోరాటం జరుగుతోంది. కచ్ రంగంలో వింగీ అనే పాక్ గ్రామాన్ని మన సేనలు వశపరచుకొన్నాయి.

ఉత్తరబంగ్లాదేశ్‌లోని హిలీ, మైమెన్‌సింగ్‌లను మన సేనలు విముక్తం కావించాయని తూర్పు ప్రాంత సైనిక కార్యాలయం ప్రతినిధి నిన్న మధ్యాహ్నం తెలియజేశారు.

వివరాలు సంగ్రహం ఎదురు చూస్తున్నామని ఆయన అన్నారు.

పలాయనం చిత్తగిస్తున్న పాక్ సైనికులు గంగానదిపై గల ఒక పెద్దవంతెనను ధ్వంసం చేశాయని ఆయన చెప్పారు.

భారత సైన్యాలు జైసాల్మేర్ రంగాలలో సరిహద్దులకు ఆవల పలో చోట నుంచి పాక్ భూభాగంలోకి పురోగమిస్తున్నాయి. సరిహద్దుకు 12 కిలో మీటర్ల దూరంలో సాంబ్ వద్ద వున్న పాకిస్తానీ చౌకీని పట్టుకోడానికి ఈ సేనలు తరలి వెడుతున్నాయి.

శత్రుసేనలు గాభర్ ఆవలకు ఉవ సంపారించుకొన్నాయి.

బార్మర్ రంగంలో నయాచోర్‌కోసం పోరాటం కొనసాగుతోంది. నయాచోర్‌ను మన పరమకోడానికిమొన్న ప్రారంభించిన సైనిక చర్య సంతృప్తికరంగా సాగుతున్నట్లు సైనిక ప్రతినిధి నిన్న జోధ్‌పూర్‌లో చెప్పారు. పదాతి దళాలకు విమానదళంనుంచి మద్దతు ఇస్తున్నదని ఆయన తెలిపారు.

నెహ్రూ బాలానంద సంఘం రక్షణనిధికి విరాళం

కొయ్యలగూడెం, డిసెంబరు 12 : నిన్న గనవరం అప్పర్ ప్రైమరీ స్కూలులో నెహ్రూ బాలానంద సంఘం కార్యవర్గ ఎన్నికలు జరిగాయి.

శ్రీ కె. కృపాదానంఅధ్యక్షతనసభజరిగినది. శ్రీ తాటిపాక వెంకటరత్నం (నెహ్రూ బాలానంద సంఘం స్థానికులు) సభా ప్రారంభోత్సవం చేశారు.

నెహ్రూ బాలానంద సంఘం రక్షణ నిధికి ఆరు రూపాయల అయిదు సైనికులు శ్రీమతి ఇందిరాగాంధికి పంపించారు.

రష్యన్ ప్రతినిధివర్గం ఢిల్లీ రాక

న్యూఢిల్లీ, డిశంబరు 12 : సోవియెట్ విదేశాంగశాఖ ప్రథమ ఉపమంత్రి శ్రీ వాసిలి కుజ్నెత్సోవ్ నాయకత్వాన ఒక ఉన్నతస్థాయి ప్రతినిధివర్గము మాస్కోనుంచి నేడు ఉదయం ఇక్కడికి చేరింది.

ఈ ప్రతినిధివర్గానికి విదేశాంగ వ్యవహారాల శాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీ ఎస్. కె. జెనర్జీ ప్రభృతులు స్వాగతం ఇచ్చారు.

ఈ ప్రతినిధివర్గములో అయిదుగురు సభ్యులు ఉన్నారు. వీరు భారత నాయకులతోను అధికారులతోను సంప్రదింపులు జరుపుతారు. ఈ ప్రతినిధివర్గము నేడు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని కలిసినుంటుంది.

ఈ ప్రతినిధివర్గము మాస్కో నుంచి బయలుదేరిన కొద్ది సేపటి తరువాత, భారత విధాన నిర్ణాయక సంఘం అధ్యక్షుడు శ్రీ డి. పి. ధార్ మాస్కో చేరారు.

పదేపదే చైనా బెదిరింపుల దృష్ట్యా, పాకిస్తాన్‌చేసిన అభ్యర్థననుసరించి ఆ దేశానికి ఆయుధాల సరఫరాకు నిక్సన్ సుముఖంగా వున్నట్లు, అనధికార పూర్వకంగా వచ్చిన సూచనల దృష్ట్యా ఢిల్లీ, మాస్కోలలో ఒకే సమయంలో సంప్రతింపులు జరుగుతున్నాయి.

భారత, రష్యాలు చేసికొన్న మైత్రీఒప్పందం ప్రకారం ఉభయ దేశాలలో ఏదేశానికయినా ముప్పు వాటిల్లినప్పుడుగాని, ఏదేశంపైనయినా దాడి జరిగినప్పుడుగాని ఇదాంటి ఉన్నతస్థాయి సంప్రదింపులకు అవకాశం ఉంది.

పాకిస్తాన్‌కు జోర్డాన్ వలంటీర్లు

అలీఆన్, డిశంబరు 12 : భారత్‌పై పాకిస్తాన్ కొనసాగిస్తున్న యుద్ధంలో జోర్డాన్ దేశీయులు సైన్య సహాయం చేయాలని జోర్డాన్ ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని ఇజ్రేల్ రేడియో నిన్న ఒక ప్రకటనలో తెలియజేసింది.

పూంచ్ పట్టణంపై పాక్ కాల్పులు

జమ్ము, డిశంబరు 12 : ఇక్కడికి 264 కిలోమీటర్ల దూరంలో [illegible] పూంచ్ పట్టణంపై నిన్న పాకిస్తాన్ సైనికులు బాంబులు జరపడం [illegible] పౌరులు గుర్తించారు.

[illegible] 15 అయింది.



FOOD CORPORATION OF INDIA

టెండరు నోటీసు నెం. F 16(5) 71-L.I

తేది 22—1—1972 నుండి గాని లేక తరువాత నిర్ణయించబడగల తేదీ నుండి గాని, ప్రారంభమునందు 6 నెలల కాలము తోను, అటుపైన యిదే షరతులు మరియు నిబంధనలతో మరొక 6 నెలల కాలము యీ కాంట్రాక్టును పొడిగించుటకు ఫుడ్ కార్పొరేషన్ వారు అధికారమును రిజర్వు చేసుకొనగల షరతులతోను మద్రాసు పోర్టు నందు ఇనుప రేలు లేక సట్టాలు ఖరీదు చేసి తీసుకొని పోవుటకు గాను కాంట్రాక్టర్లను నియమించుటకై ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారి తరపున జాయింట్ మేనేజరు (పోర్టు ఆపరేషన్స్), మద్రాసు వారిచే సీల్డు టెండర్లు దాఖలు చేయగోరబడు చున్నవి.

టెండరు ఫారములు (యితరులకు మార్చ కూడదు) పాండిచేరువానిని జాయింట్ మేనేజరు (పోర్టు ఆపరేషన్స్) ఎఫ్. సి. ఐ. 6, ఎస్ప్లనేడ్, మద్రాసు—1. వారి నుండి పొందవచ్చును. ఇందుకై సెట్టు ఒకటికి రు 5 — (అయిదు రూపాయలు మాత్రము) తేది 13—12—71 నుండి చెల్లించి పొందవచ్చును. పూర్తిగా భర్తీ చేసిన టెండరు ఫారములు యీ ఆఫీసునకు తేది 27—12—71 మ: 2 గంటలలోగా చేరునట్లు పంపవలెను. వారిని 27—12—71 సా: 3 గంటలకు తెరువబడును. (వచ్చి టెండరు వేయు వ్యక్తులు పోర్టు కాంట్రాక్టరు మేనేజరు (పోర్టు ఆపరేషన్స్) మద్రాసు వారికి చెల్లింపబడునట్లు స్టేటు బ్యాంక్ ఆఫ్ ఇండియా, లేక మరియు షెడ్యూల్డు బ్యాంకు మీద గాని డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో తీసి పంపవలెను.

అసెంబ్లీ ఎన్నికల వాయిదా: ప్రతిపక్ష నాయకుల సమ్మతి

న్యూఢిల్లీ, డిశంబరు 12 : పార్లమెంటు లోని ప్రతిపక్షాల నాయకులు నిన్న ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధితో జరిపిన సమావేశంలో వచ్చే ఫిబ్రవరిలో రాష్ట్రాల శాసనసభలకు జరుగవలసిన ఎన్నికలు వాయిదా వేయడానికి అంగీకరించినట్లు తెలుస్తున్నది.

అయితే ఇందుకు కాలపరిమితి విషయరీ ములో మాత్రం ఏకాభిప్రాయం కుదరలేదు. మూడు నెలలకు మించి ఈ ఎన్నికలు వాయిదా వేయరాదని కొందరు కోరగా, 1973 వరకు వాయిదా వేయడానికి మరికొందరు సుముఖత తెలిపారు.

ప్రస్తుత శాసనసభల కాలపరిమితిని మరొక ఏడాది పొడిగించేందుకు అవసరమైన శాసనం పార్లమెంటు ప్రస్తుత సమావేశంలో ప్రభుత్వం ప్రవేశపెట్టాలని నిర్ణయించడం జరిగింది. అయితే ఎన్నికలు ఎప్పుడు జరగాలన్న విషయం ప్రతిపక్ష నాయకులతో సంప్రదించి ప్రధాని నిర్ణయిస్తారు.

సార్వత్రిక సంతత్సరంలో ఎన్నికలు జరగాలని కోరుతున్న మార్క్సిస్టు సభ్యుల పక్షాన బెంగాలునుకూడా ఎన్నికలు జరిగే జాబితాలో చేర్చాలని కోరారు.

వచ్చే ఏప్రిల్‌లో సుమారు నిరవధిక చేయనున్న రాజ్యసభ సభ్యుల పదవీ కాలం మరొక ఏడాది పొడిగించాలని కొందరు ప్రతిపక్ష నాయకులు సూచించారు. లేనిచో ఆ స్థానాలు ఖాళీగా ఉండి, ప్రస్తుతం రాష్ట్రపతి పాలన కింద గల రాష్ట్రాలకు రాజ్యసభలో ప్రాతినిధ్యం ఉండదని వారన్నారు.

ఈ సూచన కనుక ఆమోదించేటట్లయితే రాజ్యాంగాన్ని సవరించవలసి ఉంటుంది. ప్రభుత్వం ఈ విషయం పరిశీలించాలని ఈ సమావేశంలో అంగీకరించారు.

ఒక ప్రశ్నకు ప్రధాని శ్రీమతి గాంధి సమాధానమిస్తూ, యుద్ధవిరమణ, సేనల ఉపసంహరణను కోరుతూ సమితి చేసిన తీర్మానం భారత్ పరిశీలిస్తున్నదని తానన్న విద్యార్థుల సమావేశంలో చేసిన వ్యాఖ్యానాలను భారత విధానంలో మార్పుకు సూచనగా భావించరాదని అన్నారు.

పరిహద్దులలో పరిస్థితులను గురించి రక్షణమంత్రి శ్రీ జగ్జీవన్‌రామ్ ప్రతిపక్ష నాయకులకు వివరించారు.

ఆకాశవాణి

మంగళవారం, డిశంబరు 14

హైదరాబాద్-ఎ

(505.4 మీటర్లు)

ఉ:— 6.00 వందేమాతరం 6.04 మంగళధ్వని 6.10 భక్తి రంజని 6.40 సూక్తి ముక్తావళి 6.45 ఎ. మద్దులేటప్ప 7.04 కార్యక్రమ వివరణ 7.15 క్లారినెట్ 8.20 విజయవాడ వలె

మ:— 11.45 ఉన్నతపాఠశాలలకు 12.05 చిత్రసీమ 12.40 కార్మికుల కార్యక్రమము 1.10 క్లారినెట్ 1.30 వనితావాణి

సా:— 5.30 హోప్ హ్యాప్పీనెస్ సి హాట్: క్లారినెట్ 6.30 గ్రామసీమల 7.00 అనగ అనగ 7.15 గ్రామస్థుల రేడియోగోష్ఠి 7.45 లలితసంగీతం 8.15 చిత్రసీమ 8.30 గానసుధ 8.45 నాటిక 9.15 విజయవాడ వలె 10.30 జనగణమన.

హైదరాబాద్-బి

(217.4 మీటర్లు)

ఉ:— 6.30 వందేమాతరం 7.05 రేడియో కళాశాల 7.35 లలితసంగీతం 8.00 హిందూస్థానీ సంగీతం 8.20 ఫిల్మ్‌గానే 9.00 వేణువు

మ:— 2.00 లాల్‌గుడి జి : తబ్లా 2.20 ఫిల్మ్‌గానే

సా:— 5.30 హిందూస్థానీ సంగీతం 5.45 చిత్రసీమ 6.10 రంగుల తెర 6.40 ఫిల్మ్ గానే 7.05 కర్ణాటక సంగీతం 7.30 క్రీడారంగం మరియు 8.25 హిందూస్థానీ సంగీతం 9.00 ఫిల్మ్‌గానే 9.30 పైరంగ్ 10.30 జనగణమన.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ:— 5.55 వందేమాతరం 6.04 భక్తి రంజని 6.40 సూక్తిముక్తావళి 6.55 వేణువు 7.15 లయవిన్యాసం 7.30 వాద్యబృందం 7.45 సంగీత శిక్షణ 8.20 ఎ. వెంకటేశ్వరరావు : వయొలిన్

మ:— 11.45 ఉన్నత పాఠశాలలకు 12.05 చిత్రతరంగిణి 12.40 కార్మికుల కార్యక్రమము 1.10 పసిడిపంటలు 1.20 చిత్రతరంగిణి 1.30 వనితావాణి

సా:— 5.30 ఎ. వెంకటేశ్వరరావు : వయొలిన్ 5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 పురాణ కాలక్షేపం 6.30 కల్పలత 7.15 పంటసీమలు 9.15 మొక్కపాటి నరసింహశాస్త్రి : వీణ 10.30 జనగణమన.

మద్రాస్—ఎ

ఉ:— 6.00 వందేమాతరం 6.35 సంగీతామృతం 7.45 హోటల్ వెంకటేశ్వర్లు 9.04 చిత్రగానం

మ:— 11.40 ఉన్నత పాఠశాలలకు 12.04 జయలక్ష్మి మైసూరు : వీణ 1.30 చిత్రగానం 1.40 వాద్యసంగీతం 2.10 నాట్యం 2.10 నాట్యం 2.30 జయలక్ష్మి మైసూరు: వీణ.

సా:— 5.00 వాద్యసంగీతం 5.04 బాలరామమూర్తి : గాత్రం 6.30 వాద్యసంగీతం 6.45 చిత్రగానం 8.30 తాళవాద్యకచేరి 9.15 ఎస్. నరసింహులు 10.30 హిందూస్థానీ సంగీతం 11.04 జనగణమన.

రక్షణ నిధికి ఒకరోజు జీతం

పిరాళం: కేంద్ర సిబ్బంది నిర్ణయం

ఉద్యోగులకు అదనపు తాత్కాలిక సహాయం

రేపే కేంద్ర ప్రభుత్వ నిర్ణయం ప్రకటన

న్యూఢిల్లీ, డిశంబరు 12 : దేశరక్షణ నిధికి ఒక రోజు వేతనం విరాళంగా ఇవ్వాలని కేంద్రప్రభుత్వోద్యోగుల ప్రతినిధులు నిశ్చయించినట్లు తెలుస్తున్నది.

ఉద్యోగ సంఘాల నాయకులు సోమవారంనాడు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకుని ఆమెకు ఈ నిర్ణయాన్ని తెలియచేయగలరని భావించబడుతున్నది.

1971 సెప్టెంబరు 1 నుంచి కేంద్ర ప్రభుత్వోద్యోగులకు అదనపు తాత్కాలిక సహాయం గురించి వేతన సంఘం చేసిన సిఫార్సుల అమలు సమస్యపై కేంద్ర మంత్రి వర్గ కార్యదర్శి శ్రీ టి. స్వామినాథన్ నిన్న ఉద్యోగ సంఘాల నాయకులతో చర్చలు జరిపారు. వేతన సంఘం సిఫార్సులు సోమవారంనాడు లోక్‌సభకు సమర్పించబడతాయి.

సెప్టెంబరు నుంచి నవంబర్ వరకు గల మూడు నెలల బకాయిలను మాత్రమే ప్రావిడెంట్ ఫండ్ ఖాతాలో జమకట్టడానికి నిన్నటి చర్చలో ఉద్యోగుల నాయకులు సుముఖత వ్యక్తం చేసినట్లు తెలుస్తున్నది.

(వివిధ స్కేళ్లవారికి 8 నుంచి 20 రూపాయల వరకు సెప్టెంబరు నుంచి అదనపు తాత్కాలిక సహాయం ఇవ్వాలని వేతన సంఘం సిఫార్సు చేసినట్లు విశ్వసించబడుతున్నది. విడివిడి ధరల 12 నెలల సగటు ధరల సూచి 228 పాయింట్లకు పెరిగినందున ఈ సిఫార్సు చేయబడింది. బకాయిలను ప్రావిడెంట్ ఫండ్ ఖాతాలో ఉంచాలనికూడా ప్రతిపాదించబడింది.)

ఈ సిఫార్సులపై ప్రభుత్వ నిర్ణయం సోమవారమువాడు వచ్చేవారం తొలి రోజుల్లో గాని ప్రకటించబడుతుందని తెలుస్తున్నది.

దినఫలం

సూతన వ్యవహారాలు : డిశంబరు 13 సోమవారం—సాయంత్రం గం. 6.16 వరకు తిథి మంచిది. తరువాత మంచిదికాదు. నక్షత్రం మంచిది. 14 మంగళవారం—రాత్రి గం 8.28 వరకు తిథి మంచిదికాదు. తరువాత మంచిది. సాయంత్రం గం 3.30 వరకు నక్షత్రం మంచిది. తరువాత మంచిదికాదు.

ప్రయాణాలకు : డిశంబరు 13 సోమవారం—సాయంత్రం గం 6.16 వరకు తిథి మంచిది. తరువాత మంచిదికాదు. మధ్యాహ్నం గం 12.48 వరకు నక్షత్రం మంచిదికాదు. (దుర్మరయోగం మంచిదికాదు.) తరువాత సామాన్యం (దుర్మరయోగం మంచిది.) 14 మంగళవారం—రాత్రి గం 8.18 వరకు తిథి మంచిదికాదు. తరువాత మంచిది. సాయంత్రం గం 3.30 వరకు నక్షత్రం సామాన్యం.

జన్మదినఫలం : డిశంబరు 13—ఈ సంవత్సరం పుత్రోత్పత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు అనుకూలంగా ఉంటాయి. మీరు యిది వరకు జరిపిన ఆర్థిక వ్యవహారాల వల్ల ఇప్పుడు యిబ్బంది కలుగు తుంది. ఉద్యోగంలో గౌరవ ప్రాబల్యాలు బాగుంటాయి. ప్రయాణాలు ఫలిస్తాయి. మీకు ముందుగా ఉపయోగించగల పరిచయాలు యేర్పడతాయి. ఆరోగ్యం బాగుంటుంది. కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. విద్యార్థులు మంచి మార్కులతో కృతార్థులు కావచ్చును.

13-12-71 సోమవారం

శ్రీ సం. 1893 మార్గశిరమాసం 22

మేషం

భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు లాభిస్తాయి. రావలసిన డబ్బు సమయానికి అందగలదు. కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. అశ్వినీ నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే సాయంత్రం బాగుంటుంది.

వృషభం

కొన్ని వ్యవహారాల్లో మీరు అనుకునేది ఒకటి జరిగేది మరొకటి కావచ్చును. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. దైవకార్యాలు నెరవేరతాయి. రోహిణి నక్షత్ర జాతకులు సాయంత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

మిథునం

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సహనముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు. ఆర్ద్రానక్షత్ర జాతకులకు మాత్రం సాయంత్రం బాగుండదు.

కర్కాటకం

మీ ఆలోచనలు యితరులకు లాభదాయకంగా ఉంటాయి. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. ఆశ్లేషానక్షత్ర జాతకులు సాయంత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

సింహం

వ్యాపారంలో అనుకూల వార్తలను వింటారు. సజ్జన సాంగత్యం లభిస్తుంది. వినోద కాలక్షేపాల్లో రాణిస్తారు. మిత్రులకు సహాయం చేయగలరు. మఘానక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే సాయంత్రం బాగుంటుంది.

కన్య

మీకు ముందుగా ఉపయోగించగల పరిచయాలు యేర్పడతాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. ఉత్తరా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే సాయంత్రం బాగుంటుంది.

తుల

అన్ని వ్యవహారాల్లోను అనుకూలమైన మార్పులు వస్తాయి. సాటివారిలో గౌరవం బాగుంటుంది. శుభకార్యాల విషయంలో అనుకూలత అభిస్తుంది. స్వాతీనక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

వృశ్చికం

వ్యాపారంలో యితరులకు ఇచ్చిన మాట నిలుపుకోగలుగుతుంది. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. సహనముతో కూడిన వ్యవహారాల్లో విజయం రాగలదు. జ్యేష్ఠానక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే సాయంత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

ధనుస్సు

వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. గతంలోనికి యేదోఒక విధంగా డబ్బు చేతికి రాగలదు. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. పూర్వాషాఢా నక్షత్ర జాతకులు మాత్రం సాయంత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

మకరం

అధికారుల వలన జరుగ వలసిన వ్యవహారాలు బాగుంటాయి. వృత్తిలో ప్రయోజనకరమైన సంభాషణలను జరుప గలరు. పుణ్యకార్యాలు చేస్తారు. ఉత్తరాషాఢా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే సాయంత్రం బాగుంటుంది.

కుంభం

ఇది వరకు మీకు ఆందోళన కలిగించిన వ్యవహారాల్లో అనుకూలత లభిస్తుంది. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. సంతోషకరమైన వార్తలను వింటారు. శతభిషా నక్షత్ర జాతకులకు మాత్రం సాయంత్రం బాగుండదు.

మీనం

కొన్ని వ్యవహారాల్లో ప్రయాసకు గురికాగలరు. ఉద్యోగంలో ఎవరినీ విశేషంగా నమ్మడం తగదు. మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. రేవతీనక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే సాయంత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

—సుహాష్.

AB ఆంధ్రా బ్యాంక్

మరిన్ని నూతన బ్రాంచీలు

13-12-71 గణపవరం (పశ్చిమగోదావరిజిల్లా)
ప్రారంభకులు : గౌ॥ శ్రీ సి. చ. ఎస్ అర్. వి పి. మూర్తిరాజు
మార్కెటింగ్ శాఖామాత్యులు: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

18-12-71 జంగారెడ్డిగూడెం (ప. గో. జిల్లా)
ప్రారంభకులు : శ్రీ ఎస్. ఆర్. గోవిందరాజన్ I. A. S.
పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టరు.

18-12-1971 సూర్యాపేట (నల్గొండజిల్లా)
ప్రారంభకులు : గౌ॥ ఎం. మాణిక్ రావు
ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ పరిపాలనా శాఖామాత్యులు.

30-12-1971 జగిత్యాల (కరీంనగర్ జిల్లా)
ప్రారంభకులు : గౌ॥ శ్రీ జె. చొక్కారావు
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరిశ్రమల శాఖామాత్యులు

ఆంధ్రా బ్యాంక్ లిమిటెడ్,
సెంట్రల్ ఆఫీసు : హైదరాబాదు

కె. గోపాలరావు, చైర్మన్,
ఎం. వి. సుబ్బారావు, జనరల్ మేనేజర్.

"జాతి సేవలోనున్న జాతీయము కాని బ్యాంకు"

భర్త. పిల్లలపట్ల తన కర్తవ్యం ఏమిటో మహిళకు తెలుసు.
ఆరోగ్యమే ఆనందానికి మూలమని ఆమెకు తెలుసు.
పిల్లల మధ్య ఎడం ఉన్నప్పుడు:

ఆమెను, ఆమె కుటుంబాన్నీ చూచి ఆమె స్నేహితులు ఈర్ష్య చెందుతారు.

davp 71/344

తల నొప్పా? అనాసిన్

నొప్పి నివారణకు మేలైనది. ఎందువలనంటే అది బలీయమైనది మరియు సురక్షితమైనది.



ఒలింపియన్ పుట్ బాల్ ఆటగాడు నెవిల్ డిసౌజా అనాసిన్ వాడకందారు. 'నేను ఎల్లప్పుడూ అనాసిన్ దగ్గర ఉంచుకుంటాను', అని అతను అంటాడు.

బలీయమైనది ఎందువలనంటే వ్రణంచమంతలా ఎక్కువ మంది డాక్టర్లు సిఫారసు జేసే ఔషధ నివారక పదార్థాలు అనాసిన్ ఎక్కువగా కలిగియున్నది. అందువలననే అనాసిన్ బాధనుంచి వత్యర నివారణ కలిగిస్తుంది.

సురక్షితమైనది. ఎందువలనంటే అనాసిన్ డాక్టరు ఇచ్చే మందుల మిశ్రమం వంటిది. మీరు దానిని సురక్షితంగా పిల్లలకు గూడా ఇవ్వవచ్చును. అన్ని మందుల విషయంలో వలె, మీ పిల్లలకు దీని సరియైన మోతాదు కోసం మీ డాక్టరును సంప్రతించండి.

ఉబుసు మరియు ఫ్లూ వలన కలుగు నొప్పులకు, తలనొప్పి, గొంతు నొప్పి, కండరాల నొప్పులకు మరియు పంటి నొప్పికి బాగా పనిచేస్తుంది.

అనాసిన్

భారతదేశపు ఎక్కువ జనప్రియమైన నొప్పి నివారిణి

Regd. User of TM: Geoffrey Manners & Co. Ltd.

4 విధాలుగ పని చేస్తుంది

ఒక రూపాయి పెట్టుబడి పెట్టి గొప్ప అదృష్టాన్ని పొందండి

తమిళనాడు రాఫిల్స్‌లో మీరు పెట్టుబడి పెట్టిన ఒక రూపాయి మీకు రు. ఒక లక్షకు వారసత్వము తెలుపును.

తమిళనాడు రాఫిల్ టిక్కెట్లు కొనండి

బహుమతి విలువ మొత్తము :

Rs. 14,00,000

బహుమతుల మొత్తము : 4264
ఒక్క సీరీస్‌కు

మొదటి బహుమతి రు. 1,00,000

5 రెండవ బహుమతులు	రు. 10,000 ఒక్కొక్కటి	రు.	50,000/-
10 మూడవ బహుమతులు	రు. 5,000 ఒక్కొక్కటి	రు.	50,000/-
50 నాలుగవ బహుమతులు	రు. 1,000 ఒక్కొక్కటి	రు.	50,000/-
1000 అదవ బహుమతులు	రు. 100 ఒక్కొక్కటి	రు.	1,00,000/-

పెట్టుబడి ఒక రూపాయి
గెలుపు అవకాశం

డ్రా జరుగు తేది
31-12-1971

తమిళనాడు రాఫిల్ ఇంతవరకు 264 లక్షోపతులను చేసింది
ఒక టిక్కెట్టు వెల రు. 1/- మాత్రమే

వారిసీమవాడు డైరెక్టర్ అసిస్టెన్స్ & పబ్లిసిటీ,
గవర్నమెంట్ ఆఫ్ తమిళనాడు, మద్రాసు—9.
ఉత్తరప్రత్యుత్తరములన్ని డైరెక్టర్ ఆఫ్ రాఫిల్,
తమిళనాడు, మద్రాసు 2 వారికి మాత్రమే వ్రాయవలెను.
4 సీరీస్ — లో లోటిచిన్నది.

Literoof లైట్ రూఫ్

ఆస్బెస్టాస్ రేకులు

విదేశ సాంకేతిక సంపత్తితో నేయబడినవి.

ధర: రేకు 1కి రూ 4-60 పట్టణంలో (సహా)

తేలికైనవి మరియు పగలనివి – అన్ని వాతావరణములను తట్టుకొనగలవి

లగ్జరీ నమూనాలను అదుపులో పెట్టునవి

గ్రాము: BALEJI ఏ రాష్ట్ర డిస్ట్రిబ్యూటర్లు ఫోన్ నెం. 4979

బాలాజి అండ్ కంపెనీ

గవర్నర్ పేట, విజయవాడ-2.

— ఉత్పత్తిదారులు: —

LR లైట్ రూఫింగ్స్ లిమిటెడ్

(విదేశ సాంకేతిక సంపత్తి గల ఏకైక సంస్థ)

తేనాంపేట – మద్రాసు-18

(ప్రతినిధ్యము లేనిచోట్ల డీలర్లు కావలెను)

గ్యారంటీ కలిగిన వజ్రాలు, బంగారు నగలు తయారుచేయువారు

వీకమ్‌సీ జ్యూయిలర్స్

1893 నుంచి

112, నేతాజీ రోడ్, మద్రాసు-1 ఫోన్: 31408

123, మౌంట్ రోడ్, మద్రాసు-6 ఫోన్: 88242

V-G-7

బంగ్లాదేశ్‌కు ఐక్య రాజ్యసమితిలో స్థానం

ప్రధాని తాజుద్దీన్ అహ్మద్ విజ్ఞప్తి: భారత్ సహాయానికి కృతజ్ఞత

జెస్సోర్, డిసెంబరు 12 : బంగ్లాదేశ్ వాస్తవికమైనదని, తమ ప్రభుత్వానికి విశ్వ రాజ్య సమితిలో స్థానం ఖాయమని బంగ్లాదేశ్ ప్రధాని శ్రీ తాజుద్దీన్ అహ్మద్ విజ్ఞప్తి చేశారు.

నిన్న ఇక్కడ టవున్ హాలు మైదానంలో జరిగిన పెద్ద బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ, తమ ప్రభుత్వాన్ని భారత్, భూటాన్‌లు గుర్తించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

తమ దేశాన్ని సమర్థించని అనేక దేశాల సంకుచితమైన స్వార్థ ప్రయోజనాలను విడనాడ వలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

అనేక దేశాలు ముఖ్యంగా అమెరికా బంగ్లాదేశ్‌లోని వాస్తవాలను గ్రహించకుండా సంకుచిత స్వప్రయోజనాలతో పక్షాను పాకిస్తాన్‌కు సహాయం చేస్తున్నవని ఆయన విమర్శించారు.

బంగ్లాదేశ్ విమోచన పోరాటానికి మొదటి నుంచి సైనిక మద్దతు ఇస్తూ, అణచివేతకు బడుతున్న బంగ్లా ప్రజల పక్షాన నిలబడిన భారత్‌కు తాజుద్దీన్ తన కృతజ్ఞతలు తెలిపారు.

తాత్కాలిక అధ్యక్షుడు మేజర్ జనరల్ ఎస్.ఎమ్. భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ చేస్తున్న కృషికి బంగ్లా ప్రజల తరపున అభినందనలు తెలిపారు.

తమ ప్రభుత్వం విజయ విధానాన్ని, శాంతియుత సహజీవన విధానాన్ని కొనసాగించగలదని ప్రస్తుతం బంగ్లా ప్రజల పోరాటాన్ని భారత్, రష్యాలు గట్టిగా బలపరుస్తున్నవనీ, భారత్‌ను అనుసరించి భూటాన్ కూడా తమ ప్రభుత్వాన్ని గుర్తించినదని ఆయన అన్నారు.

అమెరికా ఎం. పి. విజ్ఞప్తి

వాషింగ్టన్, డిసెంబర్ 12 : బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని స్వతంత్ర దేశంగా అమెరికా ప్రభుత్వం గుర్తించాలని అమెరికన్ కాంగ్రెసులో నిన్న హౌస్ హెల్త్ సబ్‌కమిటీ ఒక తీర్మానం ప్రతిపాదించారు.

పక్షాను పాక్ సైనిక పాలకులు బంగ్లాదేశ్ ప్రజలపై దారుణ హింసాకాండ కొనసాగించారని, ఆ ప్రాంతం ప్రజల స్వాధీనం నుంచి వారు కోల్పోయారని గత మార్చి 25 న తేదీన యాహ్యాఖాన్ సైన్యాన్ని బంగ్లాదేశ్‌లో అంతర్యుద్ధం ప్రారంభమైనదని ఆ తర్వాత భారత్, పాక్‌ల మధ్య చెలరేగిన యుద్ధాన్ని బట్టి పాకిస్తాన్ సైన్యాన్ని దేశంగా వుండజాలదన్న విషయం తేలిపోయినదని హెల్త్‌సబ్‌కమిటీ పేర్కొన్నారు.

భారత ప్రభుత్వంలో బాగా దెబ్బతిని పోయిన సంబంధాలను మెరుగుపరుచుకోడానికి అమెరికా కృషి చేయాలని బంగ్లాదేశ్‌లో ఏమూలల పరిస్థితులు నెలకొన్నా తర్వాత ఎన్నికలు జరిగి కొత్త ప్రభుత్వం ఏర్పాటు కావాలని కూడా ఆయన సూచించారు.

రక్షణనిధికి ఆంధ్ర బ్యాంకు డైరెక్టర్లచే రు. 2500 విరాళం

హైదరాబాద్, డిసెంబరు 12 : ఆంధ్రా బ్యాంకు డైరెక్టర్లు తమ వంతు విరాళం ఇవ్వనున్నారు. సమావేశంలో రక్షణ నిధికి రు. 2500 లు విరాళం యివ్వాలని నిర్ణయించారు.

బ్యాంకు అధ్యక్షుడు శ్రీ గోపాలరావు ఈ మొత్తం చెక్కును రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావుకు సమర్పించారు.

పాగాటూల్స్ కార్మికుల విరాళం

హైదరాబాద్, డిసెంబరు 12: ప్రభుత్వ రంగంలో గల (పాగాటూల్స్ సంస్థ పనివారు నెలకొన్న నెలకు ఒక అదివారం పనిచేసి లభించే వచ్చే వేతనాన్ని జాతీయ రక్షణనిధికి యివ్వాలని నిర్ణయించారు.

1971 డిసెంబర్‌లోను, 1972 జనవరిలోను దీనిలా సంపాదించిన మొత్తం సుమారు 50 వేల రూపాయలు కాగలదని అంచనా.

బంగ్లా శరణార్థులను తిప్పి పంపేందుకు సమగ్ర పథకం

రెండు మూడు నెలల్లో వారు తిరిగి వెళ్లే అవకాశం: కలకత్తాలో ఖాదిల్కార్ చర్చలు

కలకత్తా, డిసెంబరు 12 : బంగ్లాదేశ్ శరణార్థులను స్వదేశానికి తిప్పి పంపటానికి ఒక సమగ్ర ప్రణాళిక రూపొందించబడినదని వీరంతా రెండు మూడు నెలల్లోగా స్వదేశానికి తిరిగి వెళ్లగలరని భావించ బడుతున్నదని ప్రభుత్వ ప్రతినిధి నిన్న విలేకరులకు తెలిపారు.

శరణార్థులు స్వదేశానికి తిరిగి వెళ్లే విషయమై ఇరువైపుల నిర్ణయాలు, సరిహద్దు ఉల్లంఘనలు యిప్పటికి కేంద్ర పునరావాస సహాయ మంత్రి శ్రీ ఖాదిల్కార్ అధికారులతో చర్చలు జరిపారు.

బంగ్లా శరణార్థులు త్వరలో స్వదేశానికి తిరిగి వెళ్లటానికి అవసరమైన ఏర్పాట్లపై పునరావాస శాఖ అధికారులతో నిన్న రాత్రి కేంద్ర పునరావాస శాఖ మంత్రి శ్రీ ఖాదిల్కార్ చర్చలు జరిపారు.

ఢిల్లీ నుండి ఇక్కడకు వచ్చిన శ్రీ ఖాదిల్కార్ ఈ అంశంపై సుజిత్‌నగర్‌లోని బంగ్లా ప్రభుత్వంతో గూడా చర్చలు జరుపుగలరు.

మొత్తం కోటి మంది శరణార్థులలో 70 లక్షల మందికి పైగా పశ్చిమ బెంగాల్‌లో వున్నారు.

సిల్హట్, జెస్సోర్, నౌఖాలీ జిల్లాల్లో పౌరపరిపాలన

కలకత్తా, డిశంబరు 12 : బంగ్లాదేశ్‌లోని జెస్సోర్, సిల్హట్, నౌఖాలీ జిల్లాలోను, టంగ్రెల్ సబ్‌డివిజన్ ప్రాంతాలలోను యిప్పుడు పౌర పరిపాలన యంత్రాంగం ఏర్పాటయింది.

ఈ ప్రాంతాలలో స్థానిక ప్రజల తోడ్పాటుతో ముక్తివాహిని యిప్పటికప్పుడే అభివృద్ధి కార్యక్రమాలు, పునర్నిర్మాణ కార్యక్రమాలను చేపట్టినట్లు స్వాధీన బంగ్లాదేశ్ కేంద్రం నిన్న ప్రసారం చేసింది.

నిన్న బంగ్లాదేశ్ ప్రభుత్వం ఒక ప్రకటన జారీ చేస్తూ శత్రు ఆక్రమణ సమయంలో తమ పదవులు వదలి పోయిన ఉద్యోగులు వెంటనే వచ్చి పనులలో చేరవలసిందిగా కోరింది.



ఆరోగ్యంగా వుండేందుకు సూచనలు

డా. రాయ్ (Govt. Regd.) సెక్స్ స్పెషలిస్ట్

(గుప్త రోగాలకు సంబంధించినవి) సంప్రదించు వేళలు : ఉ.8-1, సా.4-9.30

రాయ్ మెడికల్ హాల్

అలంకార్ థియేటర్ ఎదుట, విజయవాడ-3

నేను కొత్తచీరలు కొని ఇబిగోవదినా అని యిచ్చే అదృష్టాలకి నేను నోచుకోలేకపోయా ఇది వాడిన చీరలు ఇచ్చుటానికి తల కొట్టేసినట్లుంది కాబట్టి నేను చేయుచున్నదేమి చూడండి!



సత్యచిత్ర సమర్పణ

తహసిల్దారుగారి అమ్మాయి

నిర్మాత: కె. పుండరీకాక్షయ్య

దర్శకత్వం: సత్యనారాయణ సూర్యనారాయణ

సంగీతం: లక్ష్మీకాంతం

లక్ష్మి పిలిస్తే పలికే

సిమెంటు తయారీ దేశాభివృద్ధి చేస్తాము!



ఆంధ్రప్రదేశ్‌లో ఉర్వరమైన కృష్ణానదిపై 302 అడుగుల ఎత్తులో నాగార్జునసాగర్ ఆనకట్ట కట్టబడియున్నది. 22 లక్షల ఎకరముల బంజర భూములను సాగుచేయుటయే ఈ ఆనకట్టు నిర్మాణ లక్ష్యము! ఇది విస్తృతరీతిగా భారతదేశ పురోభివృద్ధియొక్క మచ్చు తునక

బ్రహ్మాండమైన నాగార్జునసాగర్ ఆనకట్ట నిర్మాణమునకు కార్యసాధకమైన స్థిరత్వముకొరకు, ప్రత్యేకంగా కె.సి.పి. & దుర్గా సిమెంటు మాత్రమే ఉపయోగించబడినది

కె.సి.పి. & దుర్గా సిమెంటులో మీకు వలసిన గుణములు కలిగియున్నది. అంతేకాదు, ఇది గట్టిపడుట, నీటిలో వారకుండుట, త్వరగ గడ్డకట్టుట, మూడి పక్కని మేబురకపు పక్కదనమును కన్పింపజేయుట, మొదలగు గుణములను అత్యంత అధిక మోతాదులో గల్గియున్నవి

అంతేకాదు ఈ కె.సి.పి. దుర్గా సిమెంటుయొక్క ప్రత్యేకత దీని లేత రంగు ఏ విధమైన కర్రీ జరగకుండ కాపాడుతుంది

కె.సి.పి. & దుర్గా సిమెంటు

తయారుచేయువారు:

ది ఆంధ్రా సిమెంటు కంపెనీ లిమిటెడ్.

సేల్స్ ఆఫీసు—విజయవాడ

ది కె.సి.పి. లిమిటెడ్.

38, మౌంటు రోడ్, మద్రాసు-6

SISTA'S-KCP-167 TEL

మన దేవుళ్లు శివుడుగారికి, విష్ణువుగారికి ఎంతో తేడావుంది! శివుడు పులిచర్మం కప్పుకొని, పాములు చుట్టుకొని తిరుగుతాడు! శివాలయంలో మనకు దొరికేదేమిటి? బూడిద! మరి విష్ణుమూర్తి పట్టుపీతాంబరాలు కట్టుకొని 'మోస్ట్ గ్లామరస్'గా ఇద్దరు భార్యలతో హాలసముద్రంమీద పవ్వళిస్తాడు! అందుకే విష్ణాలయంలో చిట్టిగారెలు, చక్కెర పొంగలి, పులిహోర, దద్దోజనం-ఇన్ని లభిస్తాయి! దేవుళ్లకే ఇన్ని హంగులుంటేగానీ పలుకుబడి లేదే! మానవమాత్రులం మనమేపాటి నాయనా!



అమృతాఫిలింస్

చెల్లెలికాపురం చిత్రంలో

బ్రతుకనేర్చిన మనిషిగా నాగభూషణం చెప్పే నీతులు ఎన్నో వున్నాయి!

అమృతాఫిలింస్

మూలశంకకు

త్వరగ వస్తుకమైన

హెడన్‌సాతో

చికిత్సను పొందండి

-శస్త్రచికిత్స అవసరములేదు!

DOL-327 TEL

డిశంబరు విడుదల!

గీతశ్రీ ఫిలింస్ వారి

చిన్నమోతి ఈ చిత్రంతో కొత్తప్రత్యేక ఆకర్షణలు!

తుష్మన్ కలక్

1. పెంటెక్ కొత్త సాంకేతిక పద్ధతి ప్రకారం పాటలు 7 ట్రాక్ స్టీరియోలో తయారు చేయబడ్డవి
2. బొంబాయి మద్రాసు నగరాలలో 6 వారాలు ఆకర్షక సంగీతంతో కొనసాగి ప్రదర్శనలు జరిగినవి. అక్కడి వారు ఈ చిత్రాన్ని చూడటానికి గుంపులు గుంపులుగా వచ్చి చూస్తున్నారు.
3. పూనాలోని సెన్సార్ కమిటీలో అత్యధికంగా మెచ్చిన క్రెడిట్ మాకలా జరిగింది. మరియు బి. సరోజా దేవి ప్రత్యేక కేటగిరీ గుర్తింపు పొందినది.
4. ఒక డాన్సు సీను కోసం ఇరవై నాలుగు మంది పిల్లలు పరిచయం 34 మంది అందమైన అమ్మాయిల బొమ్మలు 7 అ. ఎత్తు అత్యంత స్వయప్రయత్నాలతో తయారు చేయబడినవి
5. అంధాల బొమ్మల ఈత సన్నివేశం మీరు మళ్లీ మళ్లీ చూచేలా అత్యధికంగా బడింది.

☆ జితేంద్ర, బబిత, హోటన్, సుజిత్‌కుమార్

సంగీతం: లక్ష్మీకాంత్ ప్యారేలాల్

దర్శకత్వం: చాణక్య నవరంగీ ఫిల్మ్స్

SUVARNA

మాతృమూర్తి మాగాణికి మహత్తర పోషకాలు





పచ్చ పచ్చని పైరులతో నిండిన పొలాలమంటి అన్నివన్నే నిండైన మెండైన పరిపంటలు. అంతా మీదే! ఎందువల్ల? సువల మరియు యూరియా మీరు వాడతారుగనక! మాతృమూర్తి మాగాణిని మరింత ఫలవంతం చేసే మహాద్భుతమైన ఎరువుల సారవ ద్వయమిది.

పరివంట సత్రజని, భాస్వరం, పొటాషంను చాలావరకు వినియోగించుకుంటుంది. కనీసం అంత మేరకు నేలను తిరిగి సారవంతం చేయాలి. 'సువల'+'యూరియా' ద్వయం తగినంతగా నేలను సారవంతం చేస్తుంది. మీ పరిపొలాలు మరింత పండుగా పరిస్తాయి. పంటకు రెట్టింపు దిగుబడి ప్రతిఒక్కరికీ అధికాహారం, మీకు అధికలాభం, మీ కుటుంబ సభ్యులందరికీ సంతోషాతిశయంతో చిరునవ్వుల చిందులాట.

సువల

ది ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లి. [ట్రాంబే యూనిట్]

(కేంద్రప్రభుత్వ యాజమాన్య సంస్థ) 5-10-173, పరేడ్ రోడ్, హైదరాబాద్-పి. పి.

Kiron

వైద్యనిపుణులరాక!

చర్మ వ్యాధులు, ఆస్మా, నరములు బలహీనత నిపుణులు

మా ప్రధాన సిద్ధ వైద్యులు

Lr. R. V. రాజన్, R.M.P. (ind) S.M.P.

క్రింది కేంద్రాలకు ప్రతినెలవస్తున్నారు. తామర, బొల్లి, తెల్ల మచ్చ, మేహమచ్చలు, నపుంసకత్వం, ఆస్మా, దగ్గు, లొమ్ముకాసం, నరములు బలహీనత, ధాతు బలహీనత, జీవిత సుఖం లేనివారు వెంటనే మా వైద్యుని సంప్రదించి సుఖములు పొందండి.

సంప్రదింపునకు ఫీజు రు. 3/— సంప్రదించే వేళలు ఉ. 8 నుండి సా. 4 వరకు.

15	డిశంబరు	కడప	ద్వారకా లాడ్జి, కలెక్టర్ ఆఫీసు ఎదురుగా.
16 &17		హైదరాబాద్	రాజమహల్ హోటల్, బింగోలి రోడ్డు.
18	—	నిజామాబాద్	శాంతినివాస్ లాడ్జి, స్టేషన్ రోడ్డు.
19	—	నరంగల్	హోటల్ సిటరాజ, స్టేషన్ రోడ్డు.
20	—	ఖమ్మం	పైనీర్ లాడ్జ్, బస్టాండు దగ్గర.
21	—	రాజమండ్రి	శాంతినివాస్ హోటల్, మెయిన్ రోడ్డు.
22	—	బాపట్ల	శాంతినివాస్, స్టేషన్ స్టేషన్ ఎదురుగా.
23	—	విజయవాడ	మోడరన్ కేఫ్, సిమెంటు వాక్.
24	—	గుంటూరు	ఉడిపి శ్రీకృష్ణభవన్, స్టేషన్ రోడ్డు.
25	—	చీరాల	బీచ్‌లాడ్జి.
26	—	ఒంగోలు	హోటల్ అభిలాష్.
27	—	నెల్లూరు	శ్రీ కోమలాలాడ్జి, మెయిన్ స్ట్రీట్.
28	—	తిరుపతి	హోటల్ టీమార్, రైల్వేస్టేషన్ దగ్గర.
29	—	చిత్తూరు	ఎం. ఎస్. ఆర్. లాడ్జి, హైరోడ్డు.

KARTHIKEYA VAIDYASALAI,

PALANI Tamil Nadu)

అతి త్వరలో!

శ్రీ వట్లూరి గంగరాజు (మండపేట) అభినందనలతో చిత్రభారతి సమర్పించు రూపేష్ ఫిలింస్ వారి

బదరీనాథ్	పూరీజగన్నాథ్	పాకిస్థాన్
సోమనాథ్	తారకేశ్వర్	కపిలగయ
బృందావన్	భువనేశ్వర్	సిరిడీసాయిబాబా
అమరనాథ్	ప్రయాగ	అన్నవరము
లక్ష్మణ ఝూల	ఉజ్జయిని	తిరుపతి
హరిద్వార్	అంబాజీపాలా	కాళహస్తి
ఋషికేశ్	ద్వారకా	మధురై
అంబరనాథ్	పుష్కర్	వంబోవైరాగ్
పశుపతినాథ్	గిరినార్	రామేశ్వరము
కేదారనాథ్	అమృతసర్	కన్యాకుమారి
గోపాతీర్థ్	మాతావైష్ణవదేవి	కుంభకోణం
జ్యోతిర్లింగ	పండరీపూర్	శ్రీరంగపట్టణం
కలకత్తాకాళి	గయ	పేటూరమత్
	కాశీ	

మున్నగు పుణ్యక్షేత్రములలోనిండిన భక్తిరసప్రధాన చిత్రం!

సంపూర్ణ తీర్థయాత్ర (తెలుగు)

మాటలు, పాటలు: శ్రీశ్రీ

సంగీతం: పెండ్యాల

(ఆంధ్ర): చిత్రభారతి

ప్రొడెడ్: రమేష్ పిక్చర్స్ (మద్రాసు)

Printed and Published for NageswaraRao Estates Private Ltd by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Sambhu Prasad Phone: Vijayawada 500, or 5220